నేటి దినపత్రిక
# సూర్య
గురువారం 9 నవంబర్ 2023 పేజీలు 8
గుంటూరు పల్నాడు

## పల్నాడులో పెరుగుతున్న
# టీడీపీ గ్రాఫ్

3 లో



పల్నాడు రాజకీయం కొత్త పుంతలు తొక్కుతోంది. 2019లో తమ ఆధిప్యాన్ని కనబరిచిన వైసిపి రానురాను జిల్లాలో చరిష్మాను కోల్పోతుందా అన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది.దీంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఒక వైపు జిల్లాలో ఆధిపత్యాన్ని కొనసాగించుకునేందుకు వైసిపి సర్వశక్తులు ఒడ్డుతుండగా, పూర్వవైభవాన్ని తెచ్చుకునేందుకు వ్యూహాత్మకంగా ముందుకు వెలుతోంది. ఈనేపథ్యంలో జనసేన కూడా టిడిపికి జత కలవడంతో టిడిపి చరిష్మా పెరిందన్నభావన వ్యక్తమవుతోంది.ఏడాది నుంచి ప్రతినెల సర్వే నిర్వహించుకుంటున్న టిడిపి గత మూడు మాసాల నుంచి జిల్లా తమ గ్రాఫ్ పెరుగతుందని గ్రహించింది. ఒక వైపు ఓటు పరంగానే కాకుండా తటస్తుల ఓటు బ్యాంకుపై కూడా కన్నేసిన టిడిపి జిల్లాలోని 7 సెగ్మెంట్లలో 5 నియోజకవర్గాలలో ఇప్పటికే ఆధిపత్యం ఉన్నట్లు భావిస్తోంది. నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

- పల్నాడులో ఆధిపత్యం మాదే అంటోన్న టిడిపి
- నెల వారీ సర్వేలో వెల్లడి
- జనసేన, టిడిపి కలయికతో మరింత పెరిగిన గ్రాఫ్
- పల్నాడులోని 7 సెగ్మెంట్లలో 5 మావే అంటోన్న టిడిపి
- చంద్రబాబు అరెస్టుతో మారిన రాజకీయం



## మొర్జంపాడులో నకిలీ పురుగు
# మందులు స్వాధీనం

- విజిలెన్స్ అధికారుల మెరుపు దాడులు
- బిలీవియా పేరుతో నకిలీ మందు తయారు
- కేసు నమోదు చేసిన అధికారులు




మాచవరం (పిడుగురాళ్ల రూరల్), మేజర్ న్యూస్

పురుగుమందుల షాపులపై విజిలెన్స్ అధికారులు నిర్వహించి నకిలీ పురుగు మందులను పట్టుకున్నారు. మండలంలోని మండలంలోని మొర్జంపాడులో జరుగుతున్న నకిలీ పురుగుమందుల విక్రయాలపై అధికారులకు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. బుధవారం జిల్లా విజిలెన్స్ అధికారులు చేపట్టిన ఈ దాడుల్లో అనేక కోణాలు వెలుగు చూశాయి. బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ మండల తయారు చేసి రైతులకు విక్రయిస్తున్నారు. ముఖ్యంగా మార్కెట్‌లో విరివిగా అమ్ముడు పోతున్న ఎఫ్ ఎం సి కంపెనీ బిలీవియా మిగతా 3వ పేజీలో

## మెడికల్ మాఫియా
# ఆగడాలు



గుంటూరుజిల్లావ్యాప్తంగావెయ్యికిపై మెడికల్ షాపులు ఉన్నాయి.ఈ షాపుల్లో విచ్చలవిడిగా మందుల అమ్మకాలు అడ్డగోలుగా ఔషధాల అమ్మకాలు సాగుతున్నా ఔషధ అధికారులు ఏమాత్రం పట్టించుకోవటం లేదు.జ్వరం వస్తే డోలో 650 వేసుకుంటే తగ్గిపోతుంది.. దీని ధర రూ.2లు.. అదే జ్వరం వచ్చిందని మెడికల్ షాపునకు వెళితే రూ.100కు తగ్గకుండా బాదేస్తారు.. జ్వరానికి వందఎందుకంటారా.. మరి వచ్చిన కొనుగోలుదారుడిని రూ.2లతో వదిలేస్తారా.. ఎంతో కొంత రాబట్టవద్దు.. అదీ ఇదీ అని రూ.100పైనే బిల్లు చేస్తారు. ఆ మందులు వేసుకుంటే తగ్గక చస్తుందా.. ఎందుకంటే అందులో ఒకటి డోలో 650 ఉండనే ఉంటుంది. మరి మిగిలిన మందులెందుకంటారఅదే మెడికల్ షాపుల వ్యాపార రహస్యం..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- అధిక ధరలతో తల్లడిల్లుతున్న రోగులు
- నిద్రావస్త వీడని డ్రగ్స్ కంట్రోల్ విభాగం
- జనరిక్ ముందు పక్కదారి
- ఇబ్బంది పడుతున్న రోగులు

"జలుబు చేస్తే మాన్‌టెక్ ఎల్‌సీ, సెట్రోజన్.. ఈ రెండు రకాల టాబ్లెట్‌లు రూ.20లు..రోజులో ఉదయం ఒకటి.. సాయం త్రం ఒకటి చొప్పున రెండు రోజులు వేసుకుంటే.. జలుబు మటుమాయం.. అంటే రెండు రోజులకు సుమారు రూ. 40లు ఖర్చు అవుతుంది. అదే మెడికల్ షాపునకు వెళ్లి చూడండి.. నాలుగు రకాలకు తగ్గకుండా మందులు ఇచ్చేస్తారు. బిల్లు చూస్తే రూ .200లకు తగ్గదు. ఇలా ఏదైనా సరే మందుల షాపునకు వెళ్లామా ఇక అంతే.. ఆ దోపిడీకి అంతే ఉండదు.. పావలా టాబ్లెట్‌ను ఏ మాత్రం బెరుకు.. భయం లేకుండా రూ.10లకు అమ్మేస్తారు.. ఎందుకంటే ప్రతి టాబ్లెట్‌పై ధర ఉండదు.. ధర ఉన్న టాబ్లెట్‌లు ఇవ్వరు. మొత్తం 10 టాబ్లెట్స్‌కు కలిపి ఒక చోటే ఎమ్మార్పీ ధర ఉంటుంది. ఆ ధర లేకుండా మందులు కట్ చేసి అమ్మేస్తారు. దీంతో కొనుగోలుదారుడికి అసలు ధర ఎంతనేది తెలియదు. ఏదో ఇచ్చారు వేసుకున్నాం.. తగ్గింది కదా ఇక చాల్లే అని వదిలేస్తాడు. అసలు దోపిడీ అంతా ఇక్కడే జరుగుతోంది"

"నేడు రోగి రోగంతో కాదు.. ముందులు కొనలేకచచ్చిపోతున్నాడు.. ఇదీ ఒక సీనియర్ డాక్టర్ చెప్పిన మాట..ఇది ముమ్మాటికి నిజం.. ఎందుకంటే మెడికల్ షాపుల మాయాజాలం అంతా ఇంతా కాదు.. రోగులను జలగల్లా పట్టి పీడించేస్తున్నారు.. ఏదైనా దీర్ఘకాలిక రోగం వచ్చిందా సామాన్యుడి బతుకు అంతే.. నెలవారీ చింతే.. మందులు కొనలేక.. మెడికల్ షాపు వద్ద బిల్లు కట్టలేక లబోదిబోమంటాడు.. మందు వేసేకోక పోతే ప్రాణాలు పోతాయ్.. అలాగని మందులు కొంటే ఇంట్లో గడవదు.. చివరకు చాలా మంది ప్రాణాలనే బలిపెడుతున్నారు".

జిల్లాలోని గ్రామాల నుంచి పట్టణాల మిగతా 3వ పేజీలో

## నేటి నుండి వై ఏపీ
# నీడ్స్ జగన్



3 లో

నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబోతున్నారు. ఇప్పటికే జిల్లాల కలెక్టర్లతో సీఎం వర్చువల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వంలో ప్రతి ఇంటికి, ప్రతి గ్రామానికి ఏం మేలు జరిగిందన్నది ప్రతి ఒక్కరికీ తెలియజేస్తాను.. గ్రామాల వారీగా ఎంత ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) చేశాం.. తద్వారా ఎంతమందికి ఏ మేరకు లబ్ధి జరిగింది అన్నదానిపై ప్రతి ఒక్కరికీ వివరాలు అందజేయాలని సీఎం ఆదేశించారు.. ఒకవేళ ఎవరికైనా ఏదైనా సంక్షేమ పథకం అందకపోతే వారికి అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అదే విధంగా.. గ్రామంలోని పాఠశాలల్లో నాడు-నేడు ద్వారా వచ్చిన మార్పులు.. ఇంగ్లిష్ మీడియం, పాఠశాలల్లో ఆరో తరగతి నుంచే ఐఎఫ్‌పీ ప్యానెల్స్, ఎనిమిదో తరగతిలో ట్యాబుల పంపిణీ వరకూ మారుతున్న విద్యా వ్యవస్థ గురించి చెప్పాలి. వైద్య రంగంలో విలేజ్ క్లినిక్స్‌తో సహా గ్రామంలో వచ్చిన మార్పు గురించి తెలియజేయాలి. ఆర్బీకేల వంటి వ్యవస్థతో పాటు, వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులు.. ప్రతి ఎకరాకు ఈ-క్రాప్ చేపడుతున్న విషయం, ఏ రకంగా పారదర్శకత పాటిస్తున్నామో కూడా చెప్పాలన్నారు. ఇక సోషల్ ఆడిట్ ద్వారా నాణ్యంగా అందుతున్న పౌర సేవలు, దిశ యాప్, తదితరఅంశాలన్నింటిపైనా ప్రజలకు అవగాహన కల్పిస్తారు.. నోడల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది, ఎమ్మార్వో ఎండిఓ మండలంలోని ఇతర అధికారులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

## బ్రహ్మారెడ్డి ని కలసిన జనసేన నాయకులు



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డిని నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బుధవారం బ్రహ్మారెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జనసైనికులు బ్రహ్మారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఇరు పార్టీ నాయకులు క్షేత్రస్థాయి నుండి కలిసి పని చేయాలని అందుకు అనుగుణంగా సమావేశాలు నిర్వహించుకోవాలని శ్రేణులను ఏకతాటిపై తెచ్చి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని నిర్ణయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి పులి హరి, బుస రామాంజనేయులు, గుండెబోయిన సాంబశివరావు, తోటకూర శ్రీనివాసరావు, గంధం మల్లయ్య,కేశనపల్లి కృష్ణ బాబు, భీమా అమరయ్య,షేక్ మదీన్, లాల కృష్ణ,కొప్పుల వెంకట రమణ, కొత్త రామలక్ష్మయ్య, జానకి నరసింహారావు, గోబ్బురి లక్ష్మణుడు,రామ్ ప్రకాష్ నాయుడు,సాయి,శెట్టిపల్లి బుగ్గ మల్లయ్య,తోటకూర మణి, భీమా అంజి,మిరియాల వెంకటేష్ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో దుప్పట్లు,పండ్లు పంపిణీ



నాదెండ్ల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మద్దిబోయిన శివ తనయుడు మద్దిబోయిన వెంకటేష్ ఆరవ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని రైతు బజార్ ఎదురుగా ఉన్న మదర్ థెరీసా విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడిసిసి చైర్మన్ మానం వెంకటేశ్వర్లు, ఆర్కే హాస్పిటల్స్ అధినేత డాక్టర్ రామకృష్ణ చేతుల మీదుగా 500 మందికి దుప్ప ట్లు, పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా వారందరికి అన్నదానం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు మాట్లాడుతూ మద్దిబోయిన వెంకటేష్ లేని లోటు తీర్చలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో చిలకలూ రిపేట నియోజకవర్గానికి చెందిన పలువురు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయ కులు, కార్యకర్తలు మద్దిబో యిన వెంకటేష్ మిత్రమం డలితో పాటు శివ బంధుమిత్రులు పాల్గొన్నారు.

## పురుషోత్తమ పట్నంలో హనుమాన్ చాలీసా



చిలకలూరిపేట, రూరల్ మేజర్‌న్యూస్: పట్టణంలోని పురుషోత్తమ పట్నంలో ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో శ్రీ పాద శ్రీ వల్లభ స్వామివారి ఆరాధన మహోత్సవాలు సప్తాహ నామ సంకీర్తన పారాయణ ఆరోవ వార్షిక కార్యక్రమంలో భాగంగా రెండో రోజున కర్ణాటక ధోడ్డేరుకు చెందిన శ్రీ మాత దత్త సతీష్ చే ఆధ్యాత్మిక ప్రసంగం జరిగింది. అలాగే సాయంత్రం 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, హరిబాబు ,తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి, సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్ కేరాఫ్ అడ్రస్

### ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్





చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: అభివృద్ధికి, సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కేరాఫ్ అడ్రస్ అని శాసనమండలి సభ్యులు, గుంటూరు – కృష్ణ – ఎన్టీఆర్ జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలోని వైదేహి కళ్యాణ మండపంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం బుధవారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మర్రి రాజశేఖర్ పాల్గొన్నారు. మంగళగిరి రూపురేఖలు మార్చిన ఎమ్మెల్యే ఆర్కేకి అందరూ అండగా నిలవాలని సూచించారు. నేటి నుంచి జరగనున్న ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అలాగే త్వరలో జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర గురించి కూడా పార్టీ నాయకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, గుంటూరు – కృష్ణ – ఎన్టీఆర్ జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి , గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు నిమ్మకాయల రాజనారాయణ , గుంటూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ మందపాటి శేషగిరి రావు , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల సచివాలయం కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆహార భద్రత నియమాలు పాటించకపోతే చర్యలు తప్పవు

### - ఫుడ్ సేఫ్టీ అధికారి లక్ష్మీనారాయణ



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: స్వీట్ షాపులు, బిర్యానీ పాయింట్లు, బేకరీలు, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంట ర్లు, హొటల్లు, టిఫిన్ సెంటర్లు తినుబండారాల చిరు వ్యాపారులు ఎవరైనా ఆహార భద్రతా నియమాలు పాటించకపోతే చర్యలు తప్పవని పల్నాడు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి లక్ష్మీనారాయణ హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని స్వీట్ షాప్, బేకరీ, పలు రెస్టారెంట్లలో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. చిప్స్ సెంటర్లలో బేకరీలలో మరిగించిన నూనెను వాడుతున్న షాపు యజమానులపై ఆయన మండిపడ్డారు. నాలుగు షాపులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార పదార్థాలలో కలర్స్ ఉపయోగించరాదని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు వాడరాదని, అలాగే ఒకసారి వాడిన వంట నూనెను మరలా వాడకూ డదని, మరిగిన నూనెను కొనుగోలు చేసేవారు ఉంటారని, లీడర్ 30 రూపాయలు చొప్పున కొనుగోలు చేస్తారని, మరిగిన నూనెను బయో డీజిల్ కు వాడతారని ఫుడ్ సేఫ్టీ అధికారి లక్ష్మీనారాయణ వివరించారు. ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తుంటామని ఆహార భద్రత నియమాలు పాటించని వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎమ్మార్పీఎస్ నాయకులకు అభినందన సభ



మాచర్ల, మేజర్ న్యూస్: ఈనెల 11 న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో మంద కృష్ణమాదిగ అధ్వర్యంలో జరిగే మాదిగ ఉపకులాల విశ్వ రూప మహాసభ కు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేయుచున్న సంధర్భంలో మాచర్ల నియోజక వర్గం నుంచి సభకు హాజరయ్యే ఎమ్మార్పీఎస్ నాయకులను బిజెపి నాయకులు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి కోటేశ్వరరావు యాదవ్ , జిల్లా ఉపాధ్యక్షులు కూని శెట్టి వెంకటేశ్వర్లు , మాచర్ల అసెంబ్లీ కన్వీనర్ గుమ్మడి నాసరయ్య, నియోజకవర్గ అధ్యక్షులు గడ్డిపర్తి శ్రీనివాసరావు , దేగల యాకోబు , అందుగుల దుర్గా ప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వినుకొండలో విద్యాసంస్థల బంద్ విజయవంతం



వినుకొండ, మేజర్‌న్యూస్: విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్ లో భాగంగా వినుకొండలో సంపూర్ణ బంద్ జరిగింది అని టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు నర్రా కిషోర్ తెలిపారు.పట్టణంలో నిర్వహిస్తున్న పలు ప్రైవేటు ప్రభుత్వ విద్యాసంస్థలను బంద్ చేశారు. టీ ఎన్ ఎస్ ఎఫ్ వినుకొండ నియోజకవర్గం అధ్యక్షుడు నర్రా కిషోర్ మాట్లాడుతూ , విశాఖ ఉక్కు పరిరక్షణకై కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణానికై విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా బంధు విజయవంతం చేసినట్టు తెలియజేశారు, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశంలోని ప్రభుత్వ సంస్థలు అన్నిటిని కూడా అమ్మేస్తున్నారని ఇది దేశద్రోహం కాదా అని ప్రశ్నించారు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా ఆంధ్ర రాష్ట్రాన్ని మోసం చేస్తూ వస్తుందని రాష్ట్రానికి రావాల్సిన హక్కులను కాలరాస్తూ ప్రత్యేక హొదా విశాఖ రైల్వే జోన్ కడప ఉక్కు పరిశ్రమ కేంద్ర విశ్వవిద్యాలయాలు హామీలను విస్మరించి ఆంధ్ర రాష్ట్రానికి తీరని అన్యాయాన్ని మిగిల్చారని మండిపడ్డారు, ఆంధ్రప్రదేశ్లో వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తూ ఉన్నటువంటి ఒకే ఒక పరిశ్రమను ప్రైవేట్ పరం చేస్తూ ఉంటే చూస్తూ ఊరుకోమని 32 మంది విద్యార్థుల ప్రాణ త్యాగ ఫలితమే విశాఖ ఉక్కు కర్మాగారం పునాదులని రక్తం చిందించిన విద్యార్థుల త్యాగాన్ని మరిచిపోమని గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ సంక్షేమ పథకాలే లక్ష్యంగా రాష్ట్ర అభివృద్ధి గాలికి వదిలేసి, ప్రత్యేక హొదా ఊసే లేకుండా కేంద్రానికి సాగిలపడి రాష్ట్రాన్ని అమ్మేస్తున్నారని రాష్ట్రానికి విభజన హామీల్లో రావాల్సిన హక్కులను అడగకుండా బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చే విధానాలకి వైసిపి మద్దతిస్తూ బానిసగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ అధ్యక్షుడు సాగర్, పల్నాడు జిల్లా టీఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి వీరగంధం ప్రశాంత్, వినుకొండ మండల కార్యదర్శి మాదినేని లక్ష్మణ్ లి ఏ ఐ ఎస్ ఎఫ్ అధ్యక్షుడు శశి, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సంతోష్ , శ్రీకాంత్, గోపాల్, జగదీష్, నాగేం ద్ర, బ్రహ్మం, మాలిక్ , ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతి ఆశ్రమంలో లయన్స్ క్లబ్ అన్నదానం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: లయన్స్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో ఎన్నార్టీ రోడ్డులో ఉన్న సాయి ప్రశాంతి వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం జరిగింది. ఆ క్లబ్ రీజనల్ చైర్మన్ నక్కకొటేశ్వరమ్మ మాతృమూర్తి తొలి వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్ర మం చేపట్టారు. ఈ సందర్భంగా నక్క కోటేశ్వరమ్మ మాట్లాడుతూ వృద్ధులను ఆదుకోవడం సామాజిక బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ క్లబ్ అద్యక్షు లు, మాజీ అద్యక్షులు పొలిశెట్టి నాగేశ్వరావు, ఎక్కల రాజేష్, ఆశ్రమ నిర్వహకురాలు అమీన తదితరులు న్నారు.

## బూత్ లెవల్ అధికారుల సమావేశం



నాదెండ్ల, మేజర్‌న్యూస్:మండలంలోని బూత్ లెవెల్ అధికారులతో తహసీల్దార్ నాంపల్లి నాగమల్లేశ్వర రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటు నమోదుకు సంబంధించిన సూచనలు, సలహాలు అందజేశారు. నూతన ఓటర్ల నమోదు, మరణాలు, డోర్ నెంబర్లు లేని, 10 కంటే ఎక్కువ ఓట్లు కలిగిన డోర్ నెంబర్లు వంటి అంశాలపై చర్చించారు. ఎన్నికల అధికారి చిలకలూరిపేట తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమావేశంలోని విషయముల గురించి బూత్ లెవల్ అధికారులకు సూచనలు చేశారు. ఎన్నికల విధులపట్ల బిఎల్ ఓ లు అప్రమత్తం గా ఉండాలని, పెండింగ్ ఉన్న ప్రతి దరఖాస్తు వ్యక్తిగతంగా విచారణ చేసి నివేదిక అందించాలని, ఎన్నికల సంఘము వారి ఆదేశాల మేరకు విధులు నిర్వహించాలని సూచించారు. బూత్ లెవల్ అధికారు ల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఎన్నికల సూపర్వైజర్లు కూడా పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



ఈపూరు మేజర్ న్యూస్: రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రాక్టర్ను మోటార్ బైక్ ఢీ కొట్టిన సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం కొండ్రముట్ల గ్రామ సమీపంలో గల ఎన్ఎస్పి కాల్వ వద్ద జరిగింది. బోడెపూడి వారి పాలెం గ్రామానికి చెందిన తానికొండ గాలయ్య (65) భార్య సుబ్బమ్మతో కలిసి ఎక్సెల్ మోపెడ్ పై వినుకొండ వైపు వెళుతున్నారు. కొండ్రముట్ల కాలువ వద్ద రోడ్డు ప్రక్కన టైర్ పంచర్ కావడంతో ట్రక్కును నిలిపి ఉంచారు. ఆ ట్రాక్టర్ డోర్లు తెరిచి ఉండడంతో ఎక్సెల్ వాహనం వెళ్లి ట్రక్కు డోర్ కు బలంగా ఢీకొట్టడంతో ఎక్సెల్ నడుపుతున్న గాలయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. అతని భార్య సుబ్బమ్మకు తీవ్ర గాయాలు అయినాయి. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ ఎస్కే మహమ్మద్ ఫిరోజ్ క్షతగాత్రురాలని చికిత్స కోరికు వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# నేటి నుండి వై ఏపీ నీడ్స్ జగన్

- ఇప్పటికే దిశ నిర్దేశం చేసిన సీఎం
- వినూత్న కార్యక్రమానికి వైసీపీ శ్రీకారం
- జగన్ ఎందుకు కావాలంటే.....
- రెండే లక్ష్యాలతో వైసిపి అడుగులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీలో వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి 2019 ఫీట్‌ను రిపీట్ చేయడంతో పాటు అంతకంటే మెరుగ్గా 175/175 ఫలితాన్ని సాధించేందుకు అధికార వైసీపీ అడుగులేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే చేస్తున్న కార్యక్రమాలతో పాటు వై ఏపీ నీడ్స్ జగన్ (జగన్ ఎందుకు కావాలి) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. ఇందుకోసం క్యాడర్‌ను ముందుగా సన్నద్ధం చేస్తోంది. సీఎం జగన్ నేరుగా ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించబోతున్నారు. సరికొత్తగా జనంలోకి : గతేడాది కాలంగా గడప గడపకూ ప్రభుత్వం పేరుతో ప్రజల్లోకి వెళ్లి అందరి కంటే ముందు తామేం చేశామో, ఏం చేయగలమో చెప్పేసిన అధికార వైసీపీ.. ఇప్పుడు వై ఏపీ నీడ్స్ జగన్ పేరుతో మరో కార్యక్రమంలో జనంలోకి వెళ్లబోతోంది. ఇన్నాళ్లు చేసిన సంక్షేమాన్ని గుర్తుచేస్తూ జగన్ తోనే ఇవన్నీ సాధ్యమనే భావనను వారిలో కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ముందుగా పార్టీ క్యాడర్ ను ఈ కార్యక్రమం కోసం సిద్దం చేస్తోంది.

**వై ఏపీ నీడ్స్ జగన్ శిక్షణా శిబిరాలు :**

వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా అధికార పార్టీకి బాగా పట్టున్న జిల్లాల్లో పార్టీ క్యాడర్‌కు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.

**రెండే లక్ష్యాలు- నేరుగా సీఎం పర్యవేక్షణ :**

వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం వచ్చే నెలలో ప్రారంభం కానుంది. ఈ క్యాంపెయిన్ ద్వారా వైఎస్సార్ సీపీ రెండు లక్ష్యాలు నిర్దేశించుకుంది. ఇందులో మొదటిది సీఎం జగన్ ప్రతి బహిరంగ సభలో చెబుతున్న వై నాట్ 175 నినాదాన్ని నిజం చేసేలా పార్టీ పనిచేయడం, రెండోది ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలంటే అనే నినాదంతో ప్రతి గడపకు వెళ్లి గత నాలుగున్నరేళ్ల పాలనలో వైఎస్సార్ సీపీ చేసిన మంచిని ప్రజలకు రాతపూర్వకంగా వివరించడం. ఈ రెండు లక్ష్యాలతో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ నిర్వహించనుంది.

**వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సాగేది ఇలా :** వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం కోసం ముందుగా సీఎం జగన్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రాంతీయ సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులకు శిక్షణ ఇచ్చారు. దీంతో పాటు పార్టీ ప్రతినిధుల సదస్సులో కూడా పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వానికి ఈ కార్యక్రమం ఎలా చేపట్టాలో సూచించారు. పార్టీ మండల అధ్యక్షులు, కన్వీనర్ల సారథ్యంలో జరిగే ఈ క్యాంపెయిన్ తో వైసీపీ ఎన్నికల సమరంలోకి అడుగుపెట్టనుంది.

## సమిష్టిగా సాగండి - జగనన్న సందేశం ఇంటింటికీ చేర్చండి

### పార్టీ శ్రేణులకు ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాళి, మేయర్ మనోహర్ హితబోధ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పదిమందికి సాయం చేయాలన్న భావనతో ప్రతి ఒక్కరూ బలమైన నాయకులుగా ఎదగాలని.. సమిష్టిగా సాగుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ సందేశాన్ని ఇంటింటికీ చేరవేయాలని.. ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి పార్టీ శ్రేణులకు హితబోధ చేశారు. పార్టీలో గ్రూపు రాజకీయాలకు, ఆదిపత్య పోరాటాలకు తావు లేదని ఆయన స్పష్టం చేశారు. పార్టీ ఎవరికి ఏ బాధ్యత అప్పగిస్తే దాన్ని చిత్తశుద్ధితో చేసుకుంటూ పోవడమే నిజమైన నాయకుల లక్షణమని తెలిపారు. అప్పుడే పదవులు వాటంతటవే వచ్చి వరిస్తాయన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో న్యాయం జరగడంలో కొంత ఆలస్యం అవుతుందేమో కానీ... అన్యాయం మాత్రం జరగదని లేళ్ళ అప్పిరెడ్డి పునరుద్ఘాటించారు. బృందావన్ గార్డెన్స్‌లోని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు క్లస్టర్-1 ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. బుధవారం జరిగిన ఈ సమావేశానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దాళి గిరి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒక నూతన నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ సామాజిక విప్లవం సృష్టించారని తెలిపారు. నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ, గుంటూరు నగరంలో గతంలో కన్నా పార్టీ మరింత బలపడినట్లు వెల్లడించారు. నగరమంతటా ఇప్పటికే జరిగిన, ఇంకా జరుగుతున్న అభివృద్ధి పనుల ఫలితంగా పార్టీ పట్ల రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని పేర్కొన్నారు. గుంటూరు నగరంలోని ప్రతి డివిజన్‌లో ఆరేడు కోట్ల రూపాయల పనులు జరిగినట్లు చెప్పారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ, త్వరలోనే జరుగనున్న ఎన్నికలు అత్యంత కీలకమైనవని తెలిపారు. సమావేశంలో క్లస్టర్ అధ్యక్షులు బందా రవీంద్రనాథ్, గుడిపాటి భాస్కర్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, ఏఎంసీ వైస్ ఛైర్మన్ షేక్ సుభాని, గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి అభయశ్రీ రత్నప్రసాద్, కార్పొరేటర్లు గేదెల రమేష్, యోగేశ్వరరావు, ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), షేక్ రోషన్, అందుగుల సంతోష్, చిష్టీ, నేతలు టెంట్ హౌస్ బాబు, పల్లపు మహేష్, బాలరాజు, ఖాజా, సోమి కమల్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడులో పెరుగుతోన్న టీడీపీ గ్రాఫ్

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

పల్నాడు రాజకీయం కొత్త పుంతలు తొక్కుతోంది. 2019లో తమ ఆధిప్యాన్ని కనబరిచిన వైసిపి రానురాను జిల్లాలో చరిష్మాను కోల్పోతుందా అన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. దీంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఒక వైపు జిల్లాలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిం చేందుకు వైసిపి అనేక కార్యక్రమాలతో బీజీ అవుతుండగా, మరో వైపు జిల్లాలో పూర్వవైభవాన్ని తెచ్చుకు నేందుకు టిడిపి వ్యూహాత్మకంగా ముందుకు వెళు తోంది. ఈనేపధ్యంలో జనసేన కూడా టిడిపికి జత కలవడంతో టిడిపి చరిష్మా మరింత పెరిందన్న భావన వ్యక్తమవుతోంది. ఏడాది నుంచి ప్రతి నెల సర్వే నిర్వహించు కుంటున్న టిడిపి గత మూడు మాసాల నుంచి జిల్లా తమ గ్రాఫ్ పెరుగతుందని సర్వేలో తేలడంతో తమ వ్యూహాలకు మరింత పదును పెడుతోంది. ఇదిలావుండగా, టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు నేపధ్యంలో తటస్తుగా ఉన్న కమ్మ సామాజిక వర్గంలో సైతం టిడిపిపై సానుబూతి పవనాలు వ్యక్తమవుతున్నాయి. 2019 లో టిడిపికి దైరమైను 30 శాతం కమ్మ సామాజిక ఓటర్లు మళ్ళీ టిడిపికి దగ్గరఅయినట్లుగా టిడిపి అంచనా వేస్తోంది. ఈ విషయంపై ఇప్పటికే టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేస్‌కు మద్దతు తెలిపిన అనేక మంది కమ్మ సామాజిక వర్గం నేతలు జిల్లాలో తమ హవా కొనసాగాలంటే కొంతమంది మార్చితే బాగుంటుందన్న వాదన తీసుకువచ్చినట్లు సమాచారం అయితే అన్నీ అంశాలను పరిశీలించిన లోకేస్ అవసరమైన చోట మార్పు కావాలన్న అన్నీ అంశాలను పరిగణలోకి తీసుకోవాలన్ని బలమైన నేతలు నియోజకవర్గంలో ఉంటే వారిని ఎలా మార్చుఆలన్న భావన కూడా వ్యక్తమయినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా నియోజకవర్గం నేతల వద్ద తమ పనులు కాకపోతే నన్ను డైరెక్టు కలవాలని సూచించినట్లు తెలుస్తోంది.

**భవిష్యత్తుకు భరోసా పేరుతో క్షేత్ర స్థాయిలో ప్రచారం:** భవిష్యత్తు కు భరోసా పేరుతో క్షేత్ర స్థాయిలో ఇప్పటికే అన్ని ప్రాంతాలు చుట్టేశారు. ఈనేపధ్యంలో చంద్రబాబు అరెస్టుతో కొన్నఇ కార్యక్రమాలు చేసినా అది ధర్నాలు, దీక్షలకు మాత్రమే ఉపయోగ పడ్డాయి. అయితే ఈ కార్యక్రమాలలో ముఖ్యంగా ద్వితీయశ్రేణి కార్యకర్తలు చేసిన విధంగా ఇన్‌ఛార్జిలు కూడా చేయలేదంటే అతిశయోక్తి కాదు. కాగా చంద్రబాబు అరెస్టుతో ఇన్‌ఛార్జిలు సైతం కొన్న చోట్ల కనిపించలేదన్న భావన కూడా పార్టీ వరగ్గాలో వ్యక్తమవుతోంది. కాగా పోరాటం చేస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నా భావనతో కొందమంది ముందుకు రావడం లేదు. ప్రశ్నిస్తే కేసు ఉపెడుతున్నారన్న విషయాన్ని జనబాహుళ్యంలోకి తీసుకెళ్ళిన టిడిపికి కొంత సానుబూతి కూడా వచ్చుఇనట్లుగా భావిస్తున్నారు. కొందరు ఇన్‌చార్జిలు ప్రెస్‌మీట్లకే పరిమిత మయ్యారన్న భావన కూడా పార్టీ అధిష్టానం వ్యక్తమవుతోంది.

**రెట్టించిన ఉత్సాహంతో దూకుతోన్న టిడిపి కేడర్:** సర్వేలలో వచ్చిన ఫలితాల కారణంగా టిడిపి కేడర్ రెట్టించిన ఉత్సాహంతో ముందుకు దూకుతోంది. ఇప్పటికే అన్నఈ పోలింగ్ బూతులను పరిశీలించిన టిడిపి శ్రేణులు వైసిపి చేస్తున్న కొన్న చర్యలను కూడా అధికారులకు ఫిర్యాదు చేశారు. చనిపోయిన వ్యక్తులను ఇప్పటి వరకు ఓటర్ల జాబితాలో తొలగించక పోవడంతో అధికారాను ప్రశ్నిస్తున్నా. అదే విధంగా గ్రామాలలో పోలింగ్ బూతులను ఏర్పాటు చేసిన నేపధ్యంలో వాటిపై అభ్యంతరాలను వ్యక్తం చేశారు. అదే విధంగా జిల్లాలో టిడిపి గ్రాఫ్ పురుగుతుందన్న విషయాన్ని తెలుసుకున్న టిడిపి శ్రేణులలో ఆనందం వ్యక్తమవుతోంది. జిల్లాలో పూర్వ వైభవాన్ని సంతరించు కోవాలన్న భావనతో ఉత్సాహంగా పనిచేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో ఉన్న 7 నియోజకవర్గాలలో 5 నియోజకవర్గాలలో ఆదిఫత్యం సాధించామన్న భావనలో ఉన్నారు. రానున్న రోజులలో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ జిల్లా పూర్వవైభవాన్ని తెచ్చుకుంటామన్న టిడిపి వర్గాలలో వ్యక్తమవుతోంది.

## మొర్జంపాడులో నకిలీ పురుగు మందులు స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

"బ్రాండ్ సెలక్ట్ చేసుకొని, దాన్ని పోలిన నకిలీ బ్రాండ్ తో నాణ్యత లేని నకిలీ పురుగు మందులు తయారుచేసి విక్రయిస్తున్నారు. అక్రమంగా అమ్ముతూ రైతుల ను మోసం అందిన సమాచారం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్సు అండ్ ఎన్ఫోర్సు మెంట్ డైరెక్టర్ జనరల్ వారి ఆదేశాల మేరకు గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ అధికారి కె.ఈశ్వరరావు ఆధ్వర్యములో దాడులు నిర్వహించారు. గుంటూరు విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ అధికారులు, స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి పల్నాడు జిల్లా, మాచవరం మండలం, మోర్జంపాడు గ్రామంలోని వేంకటేశ్వర ఫెర్టి లైసెర్స్ షాప్ నందు తనిఖీలు నిర్వహించారు. మంచాల చంద్రశేఖర రెడ్డి ఎఫ్ఎంసి (ఫుడ్ మిషనరీ కార్పొరేషన్) కంపెనీ కి చెందిన "బిలీవియా" అను పేరు గల పురుగు మందుకు, నకిలీ పురుగు మందు తయారు చేసి విక్రయిస్తున్నట్లు కనుగొన్నారు. బిలీవియా మందు మార్కెట్లో చాలా డిమాండ్ డిమాండ్ ఉంది. ఈ మందును మిరప పైరు లో తామర పురుగు నివారణకు విరివిగా వాడతారు. గుంటూరు పల్నాడు జిల్లాలో ఈ మందు సుమారు 50,000 లీటర్లు మార్కెట్లో అమ్ముతారు. దీనిని అదునుగా తీసుకొని సదరు పెస్టిసైడ్ ను బాసం గోపీ రెడ్డి ఏ విధమైన బిల్స్, ఇన్వాయిస్ లు లేకుండా సప్లై చేసి నట్లు తెలిపారు. అధికారుల విచారణలో గోపిరెడ్డి గతంలో ఒక పెస్టిసైడ్ కంపెనీ లో పనిచేసేవాడని విచారణలో తెలుస్తోంది. అతనికి ఉన్న అనుభవంతో బిలీవియా పురుగు మందు కు నకిలీ పురుగు మందు తయారు చేసి వ్యాపారం చేయు చున్నట్లు తెలియ వచ్చింది. అసలు ఈ మందు ఎక్కడ తయారు అవుతుంది ఎవరెవరు అమ్ముతున్నారు అనేది విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. షాపు లోని 20 బాటిల్స్ "నకిలీ పురుగు మందులు" (240ml) విలువ రూ. 56,160/- కలవి స్వాధీన పరచుకొని స్థానిక వ్యవసాయ అధికారిని క్రిమినల్ (420) కేసు నమోదు చేయమని విజిలెన్స్ అధికారులు ఆదేశించారు. ఈ పురుగుమందు పట్టుబడటంతో భవిష్యత్తులో కూడా ఉన్న మందుకి నకిలీ మందులు తయారు చేసే అవకాశం ఉందని ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ & ఎన్ఫోర్స్ మెంట్ వ్యవసాయ అధికారి కే. రమణ కుమార్, సబ్-ఇనస్పెక్టర్ ఎం.రామ చంద్రయ్య, స్థానిక వ్యవసాయ అధికారి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు..

## మెడికల్ మాఫియా ఆగడాలు

(మొదటి పేజీ తరువాయి)

వరకు ప్రతి చోట కొంత మంది మెడికల్ షాపుల యజమానులు రోగులను అడ్డదారిన దోచేస్తు న్నారు. వాడే మందులపై అవగాహన లేక పోవడాన్ని మెడికల్ మాఫియా అలుసుగా తీసుకుంటుంది. దీంతో సామాన్యుల, మధ్య తర గతి నుంచి దోపిడీకి తెగబడుతున్నారు. గుంటూరు, తెనాలి, పొన్నూరు, మంగళగిరి పట్టణాలతో పాటు పలు గ్రామాలు, మండల కేంద్రాల పరిధిలోని మెడికల్ షాపుల యజమానులు కొందరు ప్రజల బలహీన తలను అడ్డం పెట్టుకుని మెడికల్ మాఫి యాగా విజృంభించారు. మెడికల్ షాపుల వ్యాపారం లాభసాటిగా ఉండ డంతో విచ్చల విడిగా వెలుస్తున్నాయి. ఒక్క గుంటూరు నగరంలో సుమారు 400, తెనాలిలో 150 లకు పైగా షాపులు ఉంటాయి. దీంతోపాటు మండలాల్లో 100, ఇక డెల్టా లోని అన్ని మండలాల్లో పరిశీలిస్తే ప్రతిమండలంలో సుమారు 10 పది నుంచి 15 వరకు, మెడికల్ షాపులు ఉంటాయి. ఎంత లేదన్నా మైనర్ గ్రామానికి రెండు చొప్పున ఉం టాయి. అయినా ఎవరి వ్యాపా రం వాళ్లది. ఎందుకంటే కొంత మంది ఆర్ఎంపీ డాక్టర్లను అడ్డం పెట్టుకుని వ్యాపారం చేస్తారు. మరి కొన్ని చోట్ల ఏకంగా ఆర్ఎంపీ డాక్టర్లే మెడికల్ షాపులు పెడుతున్నారు.

**జనరిక్.. పక్కదారి!**

ముందుల షాపుల్లో మోసాలుఇంతింతికాదయా.. ఇది నిజం. డాక్టర్లు రోగికి రాసే నాలుగు రకాల మందుల్లోను రెండు రకాల మందులు మాత్రమే బ్రాండెడ్ కంపెనీలవి ఇచ్చి మిగిలిన రెండు మందులు జనరిక్ మందులను అంట కట్టేస్తున్నారు. ఎందుకంటే ధరలో వ్యత్యాసమే కారణం. బ్రాండెడ్ కంపెనీకి చెందిన రక్తపోటును తగ్గించే 15 టాబ్లెట్ల షీటు ఎంఆర్పీ రూ.346లు ఉండగా అదే జనరిక్ మందులు 15 టాబ్లెట్లు ఎంఆర్పీ రూ.300లు ఉంటుంది. ఇది ప్రభుత్వం జనరిక్ పేరుతో రూ.150లకే మెడికల్ ఏజెన్సీలకు సరఫరా చేస్తూ అదే ధరకు విక్రయించాలని ఆదే శాలు జారీ చేసింది. మెడికల్ షాపు యజమాని ఎంఆర్పీ రూ.300లకు విక్రయి స్తాడు. అంటే ఆ ఒక్క షీట్‌లోనే రూ.150 లాభం అన్నమాట.. ఇలా కొందరు మెడికల్ షాపుల యజమానులు జనరిక్ మెడి సిన్ అడ్డం పెట్టుకుని దోచేస్తు న్నారు. ప్రజలకు ఏది జనరిక్ ఏది బ్రాండెడ్ తెలి యక పోవడంతో దోపిడీకితెగబడుతున్నారు. మరో పక్క ఇంటిం టికి తిరిగి వైద్యం చేసే ఆర్ఎంపీలు, పీ ఎంపీలు కొందరు ఈ జనరిక్ మెడిసిన్‌ను పరిమితికి మించి కొనుగోలు చేసి మధ్య,పేద వర్గాలకు ఖరీదైన మందుల పేరుతో విక్రయిం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో గతంలో అధికారులు తనిఖీ చేసి కొంతమంది పీఎంపీ వైద్యులు,ఆర్ ఎంపీల వద్ద సుమారు రూ. లక్ష విలువైన రెండు వందల రకాల ఔషధాలను స్వాధీనం చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. కొన్ని మెడికల్ షాపుల్లో పనికిమాలిన రెండో రకం మందులు ఉన్న సంగతి డ్రగ్స్ అధికారులకు తెలిసినా లంచాలు గుంజి వదిలేస్తున్నట్లు సమాచారం. కొన్ని మెడికల్ షాపుల్లో వారు విక్రయించే మందులకు సంబంధించి సరైన ధ్రువపత్రాలు లేకపోవడం పరిమితికి మించి మందులు నిల్వ ఉండడంతో అప్పుడప్పుడు నామ్ కే నాస్తిగా.కేసు లు నమోదు చేసి చేతులు దులుపు కుంటున్నారు. సిబ్బంది కొరతను బూచిగా చూపి మెడికల్ షాపుల్లో అధికారులు తనిఖీలు చేయడం లేదు... మందుల వ్యాపారం కరోనా ముందు.. కరోనా తర్వాత అని చూడాలి.. ఎందుకంటే కరోనా తర్వాత చిన్న చిన్న మెడికల్ షాపుల వాళ్లు కూడాకోటీశ్వరులై పోయారు.. ఎందుకంటే తల పోటు వస్తే మెడిసిన్.. జ్వరం వస్తే మెడిసిన్.. జలుబు చేస్తే మెడిసిన్.. కరోనా భయం కారణంగా మందులు వాడని వాళ్లు లేరంటే అతిశయోక్తి కాదు. దీనికి ఇదే ఉబ్ నిదర్శనం.. కరోనాకు ముందు జిల్లాలోని ఒక గ్రామానికి చెందిన వ్యక్తి రూ. 50 వేలు అప్పు చేసి మెడికల్ షాపు పెట్టాడట. కరోనా రెండేళ్లు ముగిసేసరికి రూ. 50 లక్షల ప్రాఫిట్‌లోకి వచ్చేశాడట.. ఈ ఒక్క ఉదాహరణ చాలు.. మెడికల్ షాపుల వ్యాపారం ఎంత లాభసాటి అనేది. మరో పక్క ఔషధ నియంత్రణ శాఖ (డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్) ప్రభుత్వ నిబంధనల ప్రకారం మందుల షాపులపై నిత్యం తనిఖీలు చేయాలి. జిల్లాల విభజన తరువాత ఎక్కడా తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. దీంతో మెడికల్ వ్యాపారం విచ్చలవిడిగా సాగిపోతోంది.

## మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన అధికారులు



రెంటచింతల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన రెంటచింతలలోని ప్రభుత్వ గిరిజన బాలుర పాఠశాల,తుమ్మకోటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, ఎంపీడీవో విజయలక్ష్మి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ చౌడేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం తప్పకుండా విద్యార్థులకు అందించాలన్నారు. పౌష్టికాహార పదార్థాలతోపాటు ఇతర వంటకాలను రుచికరంగా వండాలని, పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేయాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. పాఠశాలలోని రికార్డులు పరిశీలించి మధ్యాహ్న భోజనాన్ని పిల్లలతో కలిసి వారు భోజనం చేశారు.అనంతరం పిల్లలకు ఇస్తున్న చిక్కీలపై ఆరా తీసి విద్యార్థులంతా బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జల్లమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్న కోడెల శివరామ్



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ నాయకులు, కోడెల కుటుంబానికి అత్యంత ఆప్తులు, తాడికొండ నియోజకవర్గ బండారుపల్లి మాజీ సర్పంచ్ మానుకొండ రత్తయ్య ఆహ్వానం మేరకు గ్రామంలో వేంచేసిన జల్లమ్మ తల్లి దేవాలయం నందు సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాం మొక్కులు చెల్లించుకున్నారు. తన తండ్రి స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు శాసనసభాపతిగా కొనసాగిన సమయంలో ఈ దేవాలయానికి వచ్చేవారని గుర్తు చేశారు. అప్పటి సమయంలో మొక్కుకున్న మొక్కులను నేడు చెల్లించుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువ నేత డాక్టర్ కోడెల శివరాం తెలిపారు. తమ అభిమాన నాయకుని కుమారుడు తమ గ్రామానికి రావడం పట్ల బండారుపల్లి గ్రామం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ తాడికొండ సత్తెనపల్లి నాయకులు, కార్యకర్తలు కోడెల అభిమానులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా ఎస్పీ ని కలిసి, పుష్పగుచ్చాలు అందించిన ఎస్సైలు





నరసరావుపేట, మేజర్‌న్యూస్: సాధారణ బదిలీలో భాగంగా బండ్లమోటు ఎస్సైగా నియమితులైన చెన్నకేశవులు ,పిడుగురాళ్ల పట్టణ ట్రాఫిక్ ఎస్సైగా నియమితులైన కృష్ణారావులు ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలసి, కృతజ్ఞతలు తెలపడం జరిగింది.సమర్థవతంగా విధులు నిర్వహించాలని, ప్రజల రక్షణ మరియు భద్రత కొరకు కృషి చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణ కొరకు పాటుపడాలని ఈ సందర్భంగా ఎస్సైలకు ఎస్పీ సూచించారు.

# సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేద్దాం: ఎమ్మెల్యే నంబూరు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ గారి ఆదేశాల మేరకు జరుగుతున్న సామాజిక సాధికార యాత్రను జైత్రయాత్రగా మార్చాలని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు పిలుపునిచ్చారు. సామాజిక సాధికార యాత్ర నేపథ్యంలో ఏర్పాట్లపై క్రోసూరు, బెల్లంకొండ లోని పార్టీ కార్యాలయంలో క్రోసూరు మండల ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. సామాజిక సాధికార యాత్ర కోసం నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి భారీగా అభిమానులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. సామాజిక సాధికార యాత్రలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మంత్రులు, ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఎంపీ విజయసాయిరెడ్డి గారితో కలిసి ముఖ్య నాయకులందరూ ఈ యాత్రలో పాల్గొంటారని తెలిపారు. ఈ నెల 10వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ధరణికోట జేబీ గార్డెన్స్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమవు తుందన్నారు. ముఖ్యనాయకులతో సమావేశం అనంతరం మధ్యాహ్నం 3.30 గంటలకు పాదయాత్రగా అమరావతి రథం సెంటర్ కు సామాజిక సాధికార యాత్ర సాగుతుందన్నారు. రథం సెంటర్ లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సామాజిక సాధికార యాత్ర విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు.

## మహిళల బాస్కెట్ బాల్ పోటీల్లో వాగ్దేవి విద్యార్థినుల ప్రతిభ




నరసరావుపేట, మేజర్‌న్యూస్: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంతర కళాశాలల మహిళల బాస్కెట్ బాల్ టోర్నమెంట్ లో వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభను కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్ బుధవారం తెలిపారు. ఈ నెల 6 మరియు 7వ తేదీలలో ఆర్ వి ఆర్ జె.సి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, చౌడవరం క్యాంపస్ లో నిర్వహించిన మహిళల విభాగంలో మొత్తం 8 జట్లు పాల్గొనగా వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థినిలు మంచి ప్రతిభ కనబరచి మూడవ స్థానం కైవసం చేసుకున్నారని తెలిపారు. తెలిపారు. మహిళల బాస్కెట్ బాల్ టోర్నమెంట్ లో తమ కళాశాల కు చెందిన డి. అమూల్య, త్రివేణి, కె. వి. కృష్ణవేణి, కె. భాగ్య లక్ష్మి, వి. అనూష, పి. సాయి లక్ష్మి, ఆర్. వాణి కోటేశ్వరమ్మ, టి . భారతి లు పాల్గొన్నారని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు మొదటి సంవత్సరం నుండే విద్యతో పాటు క్రీడల్లో కూడా శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు. విద్యార్థులను కళాశాల డైరెక్టర్స్ కాట్ల రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, సురేష్ బాబు, మద్దుల కోటేశ్వరరావు, పాశం కృష్ణారావు, ఇస్సపల్లి క్రిష్ణకిషోర్, ఫిజికల్ డైరెక్టర్ షేక్ కొండపల్లి బాజి, అధ్యాపకులు మరియు సిబ్బంది అభినందించారు.

## దొడ్లేరులో రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే నంబూరు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కల తీరుతోంది. అమరావతి – బెల్లంకొండ డబుల్ రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. జూన్ నెలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అమరావతి – బెల్లంకొండ డబుల్ లేన్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. అప్పటి నుంచి రోడ్డు పనులు జెట్ స్పీడ్ లో జరుగుతున్నాయి. క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామంలో సిమెంట్ రోడ్డు వేయడం మొదలుపెట్టారు. 33 అడుగుల వెడల్పుతో సిమెంట్ వేసే పనులను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. శంకుస్థాపన రోజున తొమ్మిది నెలల్లో రోడ్డు పనులు పూర్తి చేస్తామని చెప్పామని.. అంతకంటే ముందే రోడ్డు పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా పనులు జరుగుతున్నాయన్నారు. అమరావతి – బెల్లంకొండ్ డబుల్ లేన్ రోడ్డు నిర్మాణంలో భాగంగా ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైన్లు నిర్మిస్తున్నామన్నారు. దొడ్లేరులో సెంట్రల్ లైటింగ్ కూడా ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ మానుకోవాలి



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థలు బందు నియోజవర్గ కేంద్రమైన పెద్దకూరపాడు లో సిపిఐ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం బంద్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంటా గోపి పెద్దకూరపాడు నియోజవర్గ సిపిఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 32 మంది విద్యార్థులు, యువకుల ప్రాణ త్యాగం , అనేక మంది రైతులు తక్కువ ధర కి భూమిని అందించి నిర్మించుకున్న విశాఖ ఉక్కు ను ఈరోజు కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తుంటే రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు చూస్తూ కూర్చోవటం బాధాకరమన్నారు. కేంద్రం చర్యలను ఈ పార్టీలు అడ్డుకొక పోగా కేంద్ర బిజెపి కి వంత పాడుతూ ఉన్నాయని విమర్శించారు. విభజన హామీల ప్రకారం ప్రభుత్వ రంగంలో నిర్మించాల్సిన కడప ఉక్కు పరిశ్రమను ప్రైవేటు రంగంలో నిర్మించటం రాష్ట్రానికి పాలకులు చేస్తున్న ద్రోహం అన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్కరణ వ్యతిరేక విధానాన్ని విరమించుకో వాలని డిమాండ్ చేశారు, అలాగే ప్రజలు, విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విద్యాసంస్థలు పెదకూరపాడు బందు పాటించార ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పర ఉదయ శంకర్ అబ్దుల్ రహీం షేక్ అస్రాఫ్ షేక్ హోలీ శివాజీ గోపి వెంకట్రావు నాగేశ్వరరావు తదితరులు పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డౌన్ డౌన్ అంటూ ప్రైవేట్ కరణ విధానాన్ ప్రేమించుకోవాలని స్లోగన్స్ ఇచ్చారు.

## 'వై ఏపీ నీడ్స్ జగన్'కార్యక్రమం హాజరుకానున్న మంత్రి రజిని



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: గురువారం సాయంత్రం 3 గంటల నుంచి వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజిని హాజరుకానున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.చిలకలూరిపేట పట్టణంలోని 38వ వార్డు పోలిరెడ్డిపాలెం, మదర్ థేరిస్సా కాలనీ, వైయస్సార్ కాలనీ, జిడ్డు కాలనీ, కొండ్రుపాడు సచివాలయం పరిధిలో ఈ కార్యక్రమం ఉంటుం దన్నారు. అలాగే రూరల్ మండలం గంగన్నపాలెం గ్రామ సచివాలయం పరిధిలో, నాదెండ్ల మండలం సంకు రాత్రి పాడు గ్రామ సచివాలయం పరిధిలో ఉంటుందన్నారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు పట్టణ, మండల అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు, జేసిఎస్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు హాజరు కావాలని పార్టీ కార్యాలయం ప్రకటన జారీ చేసిం ది.

## టిడ్కో గృహాలకు నిఘా కెమెరాలు ఏర్పాటు చేయాలి

**- నవతరం పార్టీ రావు సుబ్రహ్మణ్యం**



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని మంచి నీటి చెరువు మార్గంలో 52 రెండు ఎకరాల విస్తీర్ణం లో గల ఏపీ టిడ్కో గృహాలు మొత్తానికి నిఘా కెమెరాలు ఏర్పాటు చేయాలని మునిసిపల్ కమీషనర్ గోవిందరావుకి నవతరంపార్టీ జాతీయ అధ్యక్షుడు రావుసుబ్రహ్మణ్యం వినతిపత్రం అందించారు. బుధవారం మధ్యాహ్నం కమీషనర్ తో భేటీ అయ్యారు. రావుసుబ్రహ్మణ్యం విజ్ఞప్తి మేరకు సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామని కమీషనర్ హామీ ఇచ్చారు. టిడ్కో గృహ సముదాయాలు వద్ద రెండు గేట్లు తొలగించిన విషయాన్ని, అసాంఘిక శక్తుల సంచారం పెరిగిన విషయం, ఇటీవల ముంతాజ్ అనే మహిళ హత్యకు గురైన విషయం కమీషనర్ దృష్టి కి తీసుకురాగా పోలీసు భద్రత కల్పించాలని లేఖను రాసినట్లు కమీషనర్ తెలిపారు. మునిసిపల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి సిసి కెమెరాలు కొనుగోలు, భద్రతా ఏర్పాట్లు కోసం తప్పనిసరి చర్యలు తీసుకోవాలని రావుసుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో పట్టణ అధ్యక్షురాలు షేక్ షమ్మీ, బాపట్ల జిల్లా అధ్యక్షుడు నలమాల తిరుపతిరావు, యద్దనపూడి మండల అధ్యక్షుడు మద్దిరాల బుచ్చియ్య ఉన్నారు.

## విద్యుత్ ఘాతానికి గురై యువకుని దుర్మరణం



రెంటచింతల, మేజర్‌న్యూస్: విద్యుత్ ఘాతానికి గురై యువకుడు దుర్మరణం చెందిన ఘటన మండల పరిధిలోని తుమ్మకోట గ్రామంలో బుధవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. తుమ్మకోట గ్రామంలో బోరింగ్ వేసే నిమిత్తం వచ్చిన మండవి రోహిత్(22),కడియ మణికంఠ గ్రామంలో రెండు బోర్లు వేసి పని ముగించుకుని బోరింగ్ వాహనంపై వెళుతుండగా, వారి తల పైన కరెంటు తీగలు తాకడంతో రోహిత్ అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరో వ్యక్తి మణికంఠను మెరుగైన చికిత్సకై నరసరావుపేటకు తరలించారు.వీరు తమిళనాడు రాష్ట్ర వాసులుగా చెబుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# యాంటిబయాటిక్స్ విచ్చలవిడి వాడకం ప్రమాదకరం




మంగళగిరి మేజర్ న్యూస్: అన్ని దేశాల్లోనూ విచ్చల విడిగా యాంటిబయాటిక్స్ వాడకం పెరిగిపోతుందనీ, దీనివల్ల జాతి మనుగడకు ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని బయోలాజికల్ సైన్సెస్ విభాగంలో పేరొందిన పలువురు శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) ప్రమాద ఘంటికలు మోగిస్తుందనీ, దీని నుంచి బయట పడేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని అభిప్రాయపడ్డారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆధ్వర్యంలో గురువారం నుంచి యాంటిబయాటిక్స్ వాడకం, ప్రత్యామ్నాయ మార్గాలపై అంతర్జాతీయ సమ్మేళనం ప్రారంభమైం ది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సును గురువారం ఏపీ ఎస్ఆర్ఎం టీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆరు దేశాలకు చెందిన 36 మంది ప్రఖ్యాత శాస్త్రవేత్తలు సదస్సుకు హాజరై యాంటిబయాటిక్స్ వాడకం, వ్యాధి నిరోధకత, వివిధ రోగాల నివారణలపై సమీక్షించారు. అనంతరం మంగుళూర్ నిట్టే యూనివర్సిటీ, ఏఎంఆర్ ఇన్సైట్స్ నెదర్లాండ్స్ మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ జయశీలన్ మురుగయ్యన్ సదస్సు ఏర్పాటుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. యూకే ఇన్నోవేట్, ఏఎంఆర్ ఇన్సైట్స్ (నెదర్లాండ్స్) గ్లోబల్ ఏఎంఆర్ హబ్(జర్మనీ) శాస్త్రవేత్తలు పలువురు ఏఎంఆర్ గురించి వివరించి యాంటిబయాటిక్స్ వాడకంపై విస్తృత ప్రచారం అవసరమని పేర్కొన్నారు. ఇన్ఫెక్షన్ కంట్రోల్ అకాడమీ ఆఫ్ ఇండియా నుంచి హాజరైన ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ బుర్రి రంగారెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ల సలహా తీసుకుని మాత్రమే అవసరమైన మోతాదులో యాంటిబయాటిక్స్ వాడాలనీ, చిన్నచిన్న జలుబు, జ్వరాలకు అవసరం లేదని చెప్పారు. మితిమీరిన యాంటిబయాటిక్స్ వాడకం వల్ల శరీరం విషతుల్యమయ్యే ప్రమాదం ఉందన్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏటా నవంబరు 18 నుంచి 24 వరకూ ఏఎంఆర్పై ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం జరుగుతుందనీ, ఇందులో భాగంగా భారత్ లోనూ ఎన్విరాన్మెంటల్ బయోలాజికల్ సైంటిస్టులు సదస్సుల ద్వారా ప్రచారం జరుపుతున్నారని వివరించారు. త్వరలో విజయవాడలో జరిగే సమ్మేళనంలో పది సూత్రాలతో కూడిన తీర్మానాన్ని ప్రవేశ పెట్టబోతున్నామని డాక్టర్. రంగారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సదస్సు నిర్వహణ కమిటీ కన్వీనర్ డాక్టర్ సుదర్శన్ గోవిందరాజన్, ప్రొఫెసర్ మార్టెన్ వాన్ దొంగెన్ (నెదర్లాండ్స్), డాక్టర్ ఇంద్రాణి కరుణసాగర్ (మంగుళూర్).. ఎస్ఆర్ఎం రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజిత్ థాపా, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి : శివ నాగ మనోహర్ నాయుడు



గుంటూరు, మేజర్ న్యూస్ : అభివృద్ధి పనులను నిర్దేశిత గడువు మేరకు చేయాలని, పనుల్లో జాప్యం జరగకుండా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు స్పష్టం చేశారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 18వ డివిజన్ లోని రామనామ క్షేత్రం నుండి అచ్చయ్య దాబా సెంటర్ వరకు సుమారు 80 లక్షల రూపాయలతో నగర పాలక సంస్థ నిర్మిస్తున్న సి.సి డ్రైన్లు మరియు రోడ్డు నిర్మాణ పనులను మేయర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలో రోడ్లు,డ్రైన్ల నిర్మాణ పనులకు టెండర్ పొందిన కాంట్రాక్టర్లు నిర్దేశిత గడువులోపు నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. తమ పాలకవర్గం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు గుంటూరు తూర్పు,పశ్చిమ మరియు ప్రతిపాడు నియోజకవర్గాల పరిధిలోని సుమారు 450 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను కుల మత పార్టీలకతీతంగా పారదర్శకంగా నిర్వహిస్తున్నా మని తెలియచేశారు. అభివృద్ధి పనులు నిర్వ హించ సమయంలో సంబంధిత ఇంజనీరిం గ్ అధికారులు నాన్యత ప్రమాణాలను తప్పనిసరిగా పర్యవేక్షిం చాలని ఆదేశించారు. అంతేకాక అభివృద్ధి పనులు నిర్వహించే ప్రాంతాల లో స్థానిక ప్రజలకు మరియు వాహనదారులకు ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పర్యటనలో కార్పొరేటర్లు నిమ్మల వెంకటరమణ, గేదెల నాగరంగమణి రమేష్, డి.ఈ.ఈ రమేష్ బాబు, ఏ. ఈ రాంబాబు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తాం : వేణుగోపాల్ రెడ్డి వెల్లడి



గుంటూరు, జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జిల్లాలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకోవడం జరుగుతున్నదని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి , నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కే.చంద్రశేఖరరావుతో కలసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 పై ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓ లు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున డాక్టరు తాతా సేవా కుమార్ , బహుజన్ సమాజ్ పార్టీ తరపున చిరుతనగండ్ల వాసు, భారతీయ జనతా పార్టీ తరుపున రాచుమల్లు వెంకట భాస్కరరావు, సీపీఎం పార్టీ ప్రతినిధి వై కృష్ణకాంత్, ఇండి యన్ నేషనల్ కాంగ్రెస్ తరపున బిళ్ళా సునీల్, తెలుగుదేశం పార్టీ తరుపున ఎన్ ఓంకార్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున అత్తోట. జోసెప్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితాను నియోజకవర్గాల వారీగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఇప్పటికే అందించడం జరిగిందన్నారు. నవంబర్ 4 మరియు 5 వ తేదిలలో నిర్వహించిన స్పెషల్ క్యాంపెన్ డే లో 4,743 క్లయిమ్స్ మరియు అభ్యంతరాలను స్వీకరించడం జరిగిందన్నారు. అలాగే డిసెంబర్ 2 మరియు 3 వ తేదీలలో ప్రత్యేక క్యాంపుల ద్వారా క్లయిమ్స్ మరియు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 15 నుండి ఇప్పటి వరకు ఫారం 6, 7 మరియు 8 ల ద్వారా 2,82,001 క్లయిమ్స్ స్వీకరించడం జరిగిందని , వీటిలో 2,07,584 క్లయిమ్స్ పరిష్కరించడం జరిగిందని , 74,417 పరిష్కరించాల్సి వుందన్నారు. ఓటర్ల జాబితా ఫైనల్ పబ్లికేషన్ నాటికి రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలియజేసిన అంశాలపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నియోజకవర్గాలలో ఈఆర్ఓ లు ఏఈఆర్ఓ లతో , బిఎల్ఓ లు, రాజకీయ పార్టీలతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని , సమస్యలపై చర్చించి పరిష్కారయించుకోవాలన్నారు. ఒకే డోర్ నెంబరుపై పది ఓట్లు వుంటే పూర్తి స్థాయిలో మరొకసారి వెరీఫై చేయాలన్నారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన వారి ఓటును మరణ ధృవీకరణ పత్రం, కుటుంబ సభ్యుల అంగీకారంతో తొలగించాల్సి వుంటుందన్నారు. బిఎల్ఓ గా విధులు నిర్వహిస్తున్న వారికి స్పెషల్ క్యాంపెన్ డే జరిగే రోజులలో సెలవులు మంజూరు చేయడబడవన్నారు. ఎస్ఎస్ఆర్ 2024 ఓటర్లకు సంబంధించి వచ్చిన అన్ని క్లయిమ్ లను ఎప్పటికప్పుడు సక్రమంగా విచారించి పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఈఆర్ఓ లు పి.శ్రీఖర్ , హరిహరనాథ్ , జ్యోతి, ఏఈఆర్ఓ లు కళ్యాణి, సాంబశివరావు , రాం ప్రసాదు, ఫణీంద్ర బాబు, రవిబాబు, డీసీపీ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో హజరత్ బాజీ షహీద్ ఔలియా దర్గా : సయ్యద్ సుభాని



పెదకాకాని మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెదకాకానిలో వేంచేసి ఉన్న హజరత్ బాజీ సహిద్ ఔలియా దర్గా అభివృద్ధి పథంలో పయనిస్తుందని జిల్లా వర్ఫ్ బోర్డ్ సభ్యుడు సయ్యద్ సుభాని పేర్కొన్నారు దర్గాలో భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి బుధవారం సుభాని వివరించారు షుమారు రెండు కోట్ల రుపాయలతో బాజీ బాబా దర్గా ప్రహరీ గోడ నిర్మాణం మరియు దర్గాకు భక్తులు రావడానికి సౌకర్యంగా 43 అడుగుల సిసి రోడ్డు నిర్మాణం, భక్తుల సౌకర్యార్థం వర్షాకాలంలో భక్తులు ఇబ్బందులు పడకుండా దర్గా లోపల భక్తుల సహకారంతో షెడ్డులు నిర్మాణం చేయడం. మరుగుదొడ్లు మరమత్తులు చేయించి భక్తులకు సౌకర్యం కలిగించడం . దర్గా దగ్గర ఉన్న షఫ బావి దగ్గర స్త్రీలు స్నానాలు చేసిన తరువాత వారికి వస్త్రాలు మార్చుకునే గది ఏర్పాటు దర్గాకు మొక్కుబడి కోసం తీసుకుని వచ్చిన మేకపోతులకు కబేళ ఏర్పాటు చేయడం దర్గా పరిసారలలో ఆవాంఛనీయ ఘటనలు జరగకుండా 20 సిసి కెమెరాలతో 24 గంటలు పర్యవేక్షణ భక్తులకు రాత్రి సమయంలో ఇబ్బంది కలగక కూడదనే ఉద్దేశంతో పెదకాకాని కెనరా బ్యాంకు వారి సహాయ సహకారంతో 3,75,000 వేలతో ఉచితంగా జనరేటర్ ఏర్పాటు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకటరోశయ్య ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యం కొరకు ఏసీ నాన్ ఏసి రూములు మరియు భక్తులకు వాహనాలు పెట్టుకోవాడానికి పార్కింగ్ వసతి .దర్గా పరిసరాలలో ఉన్న వ్యాపారుస్తులకు షాపులు నిర్మాణం చేసి మరియు ఇస్లామిక్ బోధన కొరకు మదరసా కూడా నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు సుభాని తెలియజేసారు.

# ఎంపీ అయోధ్య రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆలీ



మంగళగిరి, మేజర్ న్యూస్ : మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్యరామిరెడ్డిని బుధవారం రాత్రి ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారులు, ప్రముఖ సినీ నటుడు మహమ్మద్ ఆలీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలీ రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డిని శాలువాతో సత్కరించి మొక్కను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు డొక్కా మాణిక్య వరప్రసాద్, మర్రి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కొలకలూరులో మద్యం సేవించి వారిపై కేసు నమోదు



తెనాలిరూరల్, మేజర్ న్యూస్ : బహిరంగంగా మద్యం సేవిస్తే కఠిన చార్యలుంటాయని తాలూకా ఎస్ఐ చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు హెచ్చరించారు.రూరల్ మండలంలోని కొలకలూరు బ్రిడ్జి,హాఫ్పేట గ్రామాలలో బుధవారం సాయంత్రం బహిరంగంగా మద్యం సేవిస్తున్న నలుగురిని తాలూకా పోలీసులు అదుపులోకి తీసుకుని వారిపై కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బహిరంగంగా మద్యం సేవించిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన సహించేది లేదని,చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలుంటాయన్నారు.ఆయన వెంట కానిస్టేబుల్ రఘు ఉన్నారు.

# వికాస్ హాస్పిటల్ వైద్య సేవలను వినియోగించుకోవాలి

గుంటూరు, మేజర్ న్యూస్ : వికాస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత ఒపి తగ్గింపు ధరల్లో హెల్త్ చెకప్ ప్యాకేజీలు ప్రకటించారు. వికాస్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 30వ తేదీ వరకు డాక్టర్ ఓపీ కన్సల్టేషన్ ఉచితంగా అందిస్తున్నారు. 4 రకాల హెల్త్ చెకప్ ప్యాకేజీలు (బేసిక్, మాస్టర్, కార్డియాక్, హెరీల్ బాడీ) రాయితీతో అతి తక్కువ ధరల్లో అందిస్తున్నారు. ప్రజలందరికీ అందుబాటులో అత్యుత్తమ వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో, గుంటూరు పట్టణంలో అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలు అందించడానికి నవంబర్ 1వ తేదీన వికాస్ హాస్పిటల్స్ ప్రారంభించబడింది. పెద్ద పెద్ద నగరాల్లో లభించినట్లే, గుంటూరులో సైతం అంతర్జాతీయ ప్రమాణాలు, లేటెస్ట్ టెక్నాలజీలు, అడ్వాన్స్ సూపర్ స్పెషాలిటీ డిపార్ట్మెంట్స్ 100 పడకలతో, అపార నైపుణ్యం, అసమాన ప్రతిభతో అనుభవజ్ఞులైన డాక్టర్ల బృందం వికాస్ హాస్పిటల్స్ ప్రారంబించారు. వికాస్ హాస్పిటల్స్ అందిస్తున్న సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాల్సిందిగా వికాస్ హాస్పిటల్స్ మేనేజ్మెంట్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 10న సినిమా టివి పురస్కార ప్రదానోత్సవం




గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: కళా విపం చి, కళ పత్రిక సంయుక్త ఆధ్వర్యం లో 10వ తేదీన బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాల యం అన్నమయ్య కళావేది కపై సినీ,టివి నటులకు ఎక్స్ లెన్స్ పురస్కారాల ప్రధా నోత్సవం నిర్వహిస్తు న్నట్లు కళా విపంచి అధ్యక్షులు బొప్పన నర సింహా రావు,కళ పత్రిక సంపాదకులు డా. మహ్మద్ రఫీ బుదవారం తెలిపారు. నటనాప్రతిభతో విశిష్ట పాత్రలు పోషించి ప్రేక్షకుల గుర్తింపు,మన్ననలు పొందిన సినీ టివి నటీనటులు రాగిణి,గీతాసింగ్,డాక్టర్ సి.ఎస్. ప్రసాద్, కే.ఎస్. కుమార్,మేకా రామకృష్ణ, ,కళ్యాణ మాధవి, స్వప్న తదితరులకు పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నటి గీతాసింగ్ బృందంచే "హాస్యవల్లరి", నటి కళ్యాణ మాధవి "మిమిక్రి", ప్రముఖ కవులచే తెలుగు భాష, తెలుగు జాతి సంపద పై కవితా పఠనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కళాభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రధానోత్సవ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. సమావేశంలో జి.మల్లికార్జునరావు,డి. తిరుమలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 15 నుండి అయ్యప్ప స్వామి ఆలయంలో పడి పూజలు ప్రారంభం



దుగ్గిరాల మేజర్ న్యూస్ : దుగ్గిరాల శ్రీమణికంఠ అయ్యప్ప స్వామి ఆలయము నందు ఈ నెల 15 నుంచి జనవరి 15 వరకు ప్రతి బుధవారం స్వామివారికి పడిపూజ కార్యక్రమా లు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా ఈనెల 16న గురువారం ఆలయం బయట పెద్ద మెట్ల పూజ, 26న పౌర్ణమి సందర్భంగా దీప మహోత్సవ కార్యక్రమాలు చేపట్టనున్నారు. డిసెంబర్ 18 న శ్రీ సుబ్రహ్మ ణ్య స్వామి షష్టినీ పురస్కరించుకొని 2000 మంది అయ్యప్పలు, భవానీలు, శివ స్వాములు,ఆంజనేయ మాల ధరించిన స్వాములు పాల బిందెలు, పాలకావడీలతో గ్రామంలో ఊరేగింపు,తదుపరి నిప్పుల మీద నడక,అనంతరం స్వాములకు పాలాభిషేకం జరుపనున్నారు. అదేవిధంగా ప్రతిరోజు మధ్యాహ్నం ఒంటిగంటకు. స్వాములకు అన్న సంతర్పణ నిర్వహించనున్నారు. దీనికోసం ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

# వైకాపాలో అభివృద్ధికి మారుపేరు నిలువు దోపిడీ



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణంలో చేస్తున్న అభివృద్ధి పనులు వైకాపా నాయకుల దోపిడీ కేంద్రంగా మారాయని మాజీ ఎమ్మెల్యే , సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు . బుధవారం పొన్నూరు పట్టణంలోని పలు వార్డుల్లో వైకాపా ప్రభుత్వ హయాంలో నాసిరకంగా జరిగిన అభివృద్ధి పనులను టిడిపి రాష్ట్ర నాయకులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ టిడిపి శ్రేణులతో కలిసి పరిశీ లించారు. పట్టణంలోని 26 వ వార్డులో 6 నెల క్రితం నాసిరకంగా డ్రైనేజ్ నిర్మాణం చేపట్టడంతో ఒక్క వానకే ఆ డ్రైనేజ్ నిర్మాణం మొత్తం కూలిపోయి కొట్టుకుపోయిందని అప్పటినుండి వైకాపా పాలకులు గానీ, అధికార యంత్రాంగం గాని ఆ వైపు తొంగి చూడ లేదని విమర్శించారు. స్థానిక నివాస గృహవాసులు మురుగునీటి కాలు వలు దాటాలంటే దిన దిన గం డంగా మారిందని వాపోతున్నారు. కాలువపై చెక్కలు వేసుకుని అటు ఇటు రాకపోకలు సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే దానివలన తరచూ చిన్నారులు, వృద్ధులు పట్టు జారీ మురికి కాలంలో పడిపోతున్నట్లు ఆ ప్రాంతవాసులు నరేంద్ర కుమార్ వద్ద తమ గోడు వెళ్ళబోసు కున్నారు. తమ సమస్యపై అధికారులను పలుమా ర్లు కలిసి నప్పటికీ స్పందించలేదని, తమ తరఫున పోరాడాలని నరేంద్ర కుమార్ కు విజ్ఞప్తి చేశారు. అలాగే పట్టణంలోని మూడవ వార్డు తహసీల్దార్ కార్యాలయము వద్ద నిర్మించిన సిమెంటు రోడ్డు 4 నెలలకే గుంటలు పడి రాళ్లు పైకి లేచి దెబ్బతిన్న సిమెంట్ రోడ్లను నరేంద్ర కుమార్ పరిశీలించారు. రోడ్డు ప్రమాదకరంగా ఉందని హెచ్చరిక పేరుతో ఎర్ర రంగుతో ప్రమాదమని అని స్వయంగా ఆయన రాశారు. అలాగే ఎస్టి కాలనీలో అసం పూర్ణంగా వదిలేసిన కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పరిశీలించి, తదుపరి సమీపంలోని అపార్ట్మెంట్ వద్ద వైకాపా నాయకుడికి చెందిన కుమారుడు వేసిన నాసిరకం సిమెంట్ రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పట్టణ అహ్మద్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, ఏడుకొం డలు, ఎండి జానీ భాష, మాజీ కౌన్సిలర్లు ఆకుల సాంబశివరావు, కామంచి సుబ్బారావు, తానికొండ లక్ష్మీనారాయణ చౌదరి, సిలార్ భాష, అనిశెట్టి వీరబాబు, పిన్నమనేని కోటేశ్వరరావు, మహమ్మద్ గౌస్, టిడిపి నాయకులు బొర్రు రామారావు, మాదల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎద్దు సోంబాబు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ, పొన్నూరు పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు తోటకూర నరేష్, మొవ్వా వెంకటకృష్ణ, బాజీ సాహెబ్, కరిముల్లా బాజీ, అరె వర ప్రసాద్, భాస్కర్, దుర్గా హనుమంత ప్రసాద్, ఇస్మాయిల్, మహమ్మద్, నిమ్మగడ్డ ధర్మారావు, రాధాకృష్ణ, హజరత్ వలి, భాష, నాని, కలాం తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలో దళితుల ఎజెండా ఉండాలి



తుళ్లూరు మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు కలిసి ఉమ్మడిగా ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేస్తున్నారని, అందులో దళి తుల జెండా, ఎజెండా బలంగా ఉండాలని అమరా వతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోట య్య విజ్ఞప్తి చేశారు. విజయవాడ ప్రెస్ క్లబ్ లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు రాజకీయ పార్టీలు ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారని, ఆ మేనిఫెస్టోలో వైకాపా పరిపా లనలో దగాపడ్డ, దిగాలు పడ్డ ఎస్సీ, ఎస్టీ, మైన ర్టీల బతుకు తెరువుకు, భద్రతకు భరోసా ఇవ్వాలి అన్నారు. ముఖ్యమంత్రి మేనమామ పేరు చెప్పి, దళితులకు చెందిన 27 రకాల సంక్షేమ పథకాల ను నిలిపేశారని, ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ లకు నిధు లు లేకుండా చేశారని, ఉపాధి, ఉద్యోగ అవకా శాలను దూరం చేశారని చెప్పారు. 33 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించారన్నారు. మరోపక్క నర్సీపట్నం డాక్టర్ సుధాకర్ నుండి కంచికచర్ల శ్యాం కుమార్ వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు,శిరోముండనాలు, మూత్ర విసర్జనలు జరిగాయని తెలిపారు. ఈ సంఘటనలు అన్నింటిపై భవిష్యత్తులో ఎలాంటి చర్యలు తీసుకుం టారో, ఎలాంటి భద్రత కల్పిస్తారో మేనిఫెస్టోలో పొందుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కుంతీదేవి పాండవులకు అన్నం పెట్టేటప్పుడు సగభాగం భీమసేనుడికి, మరో సగభాగం మిగిలిన నలుగురు పాండవులకు పెడుతుందని, కురుక్షేత్ర యుద్ధంలోనూ భీమసేనుడి పాలు సగభాగమని అంటూ, రేపటి వైసిపిపై జరిగే యుద్ధంలో దళితుల పాత్ర భీమసేనుడి పాత్ర వంటిదని అభివర్ణిం చారు. 2009, 2019 లలో జరిగిన చారిత్రక తప్పిదాలను జరగనివ్వబోమని హెచ్చరిం చారు. అలాంటి తప్పులు జరిగితే రాష్ట్ర భవిష్య త్తును ఊహించ లేమని ఆందోళన వ్యక్తం చేశారు. కలుపుకోవాల్సిన శక్తులను కలుపుకోవాలని, యుద్ధం సక్రమంగా జరగాలని , అందుకు తాము కాపలా కాస్తామని స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో బహుజన ఐకాస నాయకులు మామిడి సత్యం, రెల్లి సంక్షేమ సంఘం నాయకులు శిరంశెట్టి నాగేంద్ర రావు, నేషనల్ నవక్రాంతి పార్టీ అధ్యక్షులు కనకం శ్రీనివాసరావు, ఐకాస కార్యదర్శి వజ్రాల రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి వై నీడ్ ఏపీ జగన్



తాడికొండ మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటినుండి ఈ నెల 23వ తేదీ వరకు తాడికొండ నియోజకవర్గం లో వై నీడ్ ఏపీ జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైసిపి తాడికొండ నియోజకవర్గం సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు గుంటూరు నగరంలోని తాడికొ ండ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో బుధవా రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ కుమార్ మాట్లాడారు నియోజకవర్గం లోని ఫిరంగిపురం మేడికొం డూరు తాడికొండ తుళ్లూరు మండలాల పరిధిలో ఉన్న సచివాలయాలపరిధిలో ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు ప్రతిరోజు ఒక్కో సచివాలయం పరిధిలో స్థానిక సమస్యలు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కార మార్గాలను చూపుతామన్నారు అలాగే ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి తిరిగి వారికి తెలియప రచటం జరుగుతుందన్నారు పార్టీ మండల అధ్యక్షు లు ఆరోజు అదే గ్రామంలో నిద్రిస్తారని తెలిపారు ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను 95% నెరవేర్చటం జరిగిందన్నారు అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరో 30ఏళ్ల పాటు అధికారంలో ఉంటారని జోష్యం చెప్పారు రెండవ విడతలో తాడికొండ నియోజ కవర్గంలో బస్సు యాత్ర జరుగుతుందని అన్నారు ఎమ్మెల్యే శ్రీదేవి తాడికొండ నియోజక వర్గాన్నిఅవినీతిమయంగా మార్చిందని అందిన కాడికి దోపిడీకి తెగబడిందని నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించిందని ధ్వజమెత్తారు కార్యక్రమంలో పార్టీ నాయకులు బి వెంకటేశ్వర రెడ్డి కొప్పుల శేషగిరిరావు కందులసిద్దయ్య మన్నవ రాజేష్ టి వెంకటరెడ్డి అబ్బాస్ పాల్గొన్నారు

## కాల్వకట్ట కోతకు గురి కాకుండా అడ్డుగోడను నిర్మించాలి



దుగ్గిరాల మేజర్ న్యూస్ : దుగ్గిరాల గ్రామంలోని లాకుల వద్ద గల కట్ట నీటి ప్రవాహానికి కోతకు గురవుతుందని తక్షణమే కాలువ కట్ట కోతకు గురికాకుండా అడ్డ గోడను నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు .వంతెనకు కుడి వైపున కొమ్మమూరు కాలువ కట్ట నీటి వేగానికి కోతకు గురై అయ్యప్ప స్వామి ఆలయం ఆవరణలోకి. నీరు వస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు . రానున్న సీజన్లో కాలువలో నీటి ప్రవాహ వేగం అధికంగా ఉంటుందని ,దానికి తోడు వర్షాకాలం రానున్నందున మరింతగా నీటికి కట్ట కోతకు గురవుతుందంటున్నారు .ఇప్పటికే చాలా భాగం కోతకు గురైనదని తక్షణమే అడ్డుగోడను నిర్మించి కాల్వకట్ట కోతకు గురికాకుండా చూడాలని అధికారులకు గ్రామ ప్రజలు మొరపెట్టుకుంటున్నారు .వర్షాకాలం రాకముందే కాలువ కట్ట కోతకు గురి కాకుండా నిర్మాణం చేపట్టాలని ప్రజలు పదేపదే కోరుకుంటున్నారు.

# నల్లపాడు సిఐగా రాంబాబు



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు సౌత్ సబ్ డివిజన్ నల్లపాడు స్టేషన్ సిఐగా రాంబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం సిఐగా పనిచేస్తున్న బత్తుల శ్రీనివాసరావు రేంజ్ విఆర్‌ఓ బదిలీపై వెళ్లారు. ఎస్సై 2009 బ్యాచ్ కి చెందిన రాంబాబు గుంటూరు కొత్తపేట, పట్టాభిపురం, నల్లపాడు, క్రోసూరు స్టేషన్లో పనిచేశారు. అనంతరం ఇంటిలిజెన్స్ విభాగానికి బదిలీపై వెళ్లారు. ఇటీవల సిఐగా పదోన్నతి పొందారు. సిఐగా బాధ్యతలు స్వీకరించిన రాం బాబు మర్యాదపూర్వకంగా మాజీ హోం మంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత ను కలిశారు. ఎస్సైగా పనిచేసిన అనుభవం ఉండటంతో స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతిష్ట చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అలాగే శివారు ప్రాంతాల్లో ముఖ్యంగా జాతీయ రహదారి పరిధిలో డీజిల్ దొంగతనాలు, మొబైల్ దొంగతనాలు ఇటీవల హెచ్చు మీరాయి. చోరీల నియంత్రణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు మార్గంపై రాత్రి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. శాంతి భద్రతలతో పాటు నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తానని సీఐ రాంబాబు విలేకరులకు తెలిపారు.

# కాలువ నిర్మాణం చేయనివైసిపి ప్రభుత్వం : దూళిపాళ్ల నరేంద్ర కుమార్



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : పట్టణంలోని 26వ వార్డుకు వచ్చి ప్రజలను పలకరించే దమ్ము వైసీపీ నాయకులకి ఉందా..? డబ్బు మోజులో పడి ప్రజలపై ఇంత కర్కోటకమా..? సైడు కాలువలు కట్టలేని మీరా... పొన్నూరు రోడ్లు విస్తరించి అభివృద్ధి చేసేది అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సంగం డైరీ చైర్మన్ ధూళి పాళ్ళ నరేంద్ర కుమార్ ఆరోపించారు. బుధవారం పొన్నూరు పట్టణంలోని 26వ వార్డులో ఆయన పర్యటించారు. అక్కడి ప్రజలు పడుతున్న అవస్థలను చూసి ఆయన చలించిపోయారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏడు నెలల క్రితం ఎమ్మెల్యే రోశయ్య ముఖ్య అనుచరుడు ఇక్కడ లక్షల రూపాయల ప్రజా ధనంతో సైడు కాలువ నిర్మించిన వారం రోజులకే ఒకరోజున కురిసిన తేలికపాటి వర్షానికే కొట్టుకు పోయిందన్నారు. ఈ కాలువ దుస్థితిని పరిశీలించి ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కాలువ కొట్టుకుపోయి 7 నెలలు గడుస్తున్నా ఈ కాలువ కాంట్రాక్టులో తన వాటా తనకి వస్తె చాలు, ప్రజలు ఏమైపోయినా పర్వాలేదు అనుకున్న ఎమ్మెల్యే రోశయ్య కానీ, నాసిరకం కాలువ కట్టిన ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు అయిన కాంట్రాక్టరు కానీ, మునిసిపాలిటీ అధికారులు కానీ వచ్చి ఇక్కడి ప్రజలు పడుతున్న కష్టాన్ని తీర్చే ప్రయత్నం చేయకపోవడం దురదృష్ట కరమన్నారు. ప్రభుత్వం స్పందించక పోవడంతో ప్రజలు చేసేది లేక ఎవరి ఇళ్ళ ముందు వారు రోడ్డు మీద నుండి ఇళ్లలోకి వెళ్ళడానికి చెక్క వంతెనలు నిర్మించుకుని అత్యంత ప్రమాదమని తెలిసినా ఆ వంతెనపై నుండే రాకపోకలు సాగిస్తుండడం చూసి ఆవేదన చెందారు. ఈ పర్యటనలో భాగంగా చెక్క వంతెన వద్ద నుండి అక్కడ నివాసం ఉంటున్న ఓ పెద్దావిడను పలకరిస్తే తన మనవళ్ళు రోజు ఆ చెక్క వంతెన పై నుండి వస్తుంటే పడిపోతారేమో అని భయంగా ఉందని కన్నీరు పెట్టుకున్న పెద్దమ్మ ను ఆయన ఓదార్చారు. దీనిలో భాగస్వాములు అయిన ఎమ్మెల్యే, కాంట్రాక్టరు, ప్రభుత్వ అధికారులకు నా సూటి ప్రశ్నలు. మీ పిల్లలు ఆడుకోవడానికి విలాసవంత మైన పార్కులా? కనీసం ఈ పిల్లలకి ఇంట్లోకి వెళ్ళడానికి కూడా ప్రాణాలతో చెలగా టం ఆడాలా? అని విమర్శించారు. ఈ 26 వార్డులో నాసి రకం సైడు కాలువ కట్టిన కాంట్రాక్టరు పై చర్యలు తీసుకుని మింగిన ప్రజా సొమ్ము రాబట్టి నాణ్యమైన సైడు కాలువ నిర్మాణం వెంటనే చేపట్టాలని ప్రజల పక్షాన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా తిరుగుబాటు తప్పదని హెచ్చరిం చారు. పొన్నూరులోని ఒక వార్డులో కనీసం సైడు కాలువ కట్టలేని ఈ ప్రభుత్వం రోడ్డు విస్తరణ పేరుతో పొన్నూరును నాశనం చేసి దాదాపు 100 రోజులు పూర్తవు తుందని చెప్పారు. సుమారు 100 మీటర్లు సైడు కాలువ కట్టలేని ఈ ప్రభుత్వం రెండు కిలోమీటర్లు రోడ్డు విస్తరించి పొన్నూరును అభివృద్ధి చేస్తుందా.. అనే ప్రశ్నకు ప్రజలే జవాబు చెప్పాలని ఆయన కోరారు. ఏది ఏమైనా నా పొన్నూరు నియో జకవర్గ ప్రజలకు న్యాయం జరిగేవరకు ప్రజలపక్షా న పోరాడతానని హామీ ఆయన హామీ ఇచ్చారు.

# అభివృద్ధి చూసి జీర్ణించుకోలేక పోతున్న ధూళిపాళ్ల నరేంద్ర



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : గత కౌన్సిల్ లో మీరు చేసిన పనులను ఒక్కసారి గుర్తు చేసుకోండి..అని నరేంద్ర కుమార్ కు వైసిపి నాయకులు హితవు పలికారు. బుధవారం సాయంత్రం పొన్నూరు నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మీరు చేయరు..మమ్మల్ని చేయనివ్వరు..గత ప్రభుత్వ కాలంలో మీరు చేసింది ఏమీ లేదని వారు విమర్శించారు. మీరు చూసే రోడ్లు కానీ ...డ్రైనేజీ కాలువలు పనులు జరుగుతున్నాయని, ఈ లోపే మీరు మీ పార్టీ మనుగడ కోసం .. మీ స్వార్థ బుద్ధి కోసం మీరు చేసే విష రాజకీయాలను ప్రజలు చూస్తున్నారని ఎద్దేవా చేశారు. రాబోయే కాలంలో మీకు తగు బుద్ధి చెప్తారని ఖబడ్దార్ నరేంద్ర అంటూ .. వారు హెచ్చరించారు . ఈ సందర్భంగా పొన్నూరు ఏఎంసి చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఎ మహమ్మద్ మాట్లాడుతూ తన మనుగడ కోసం నరేంద్ర కాళ్లకు బలపం కట్టుకొని మరీ ఎమ్మెల్యే రోశయ్య మీద బురదజల్లే ప్రయత్నం చేస్తూ రోడ్ల వెంబడి తిరుగుతూ 26వ వార్డులో వర్క్ ప్రాసెస్ లో జరుగుతున్న దగ్గర ప్రమాదమని పెయింట్లు వేస్తూ పిచ్చి రాతలు రాసే నరేంద్రా 25 సంవత్స రాల నీ హయాంలో పొన్నూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయ లేదని ..కిలారి వెంకట రోశయ్య చేస్తున్న పొన్నూరు పట్టణ అభివృద్ధి కార్యక్రమాలపై విషం చిమ్ముతూ... పచ్చ మీడియాతో నీవు చేస్తున్న దురాగతాలను ప్రజలందరూ చూస్తున్నారని ఈ నాలుగున్నర సంవత్సర కాలంలో మా నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి సుపరి పాలనలో పొన్నూరు అభివృద్ధికై విశేషమైన కృషి చేస్తూ శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య ఆధ్వర్యంలో పొన్నూరు పట్టణ రూపురేఖలను మార్చారనటంలో ఎలాంటి సందేహము లేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల వైసీపీ అధ్యక్షుడు రుద్రపాటి ఆదిశేషు, మాజీ కౌన్సిలర్ అనిలా కుమారి, దండమూడి గ్రామ సర్పంచ్ భవనం వంశీ రెడ్డి, స్టేట్ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ దాసరి నారాయణరావు, వైసీపీ నాయకులు మూర్తి రాజు, గోపిరెడ్డి వాసు, షేక్ సర్దార్, ఇంగేటి వెంకటసుబ్బయ్య, గేరా సుబ్బయ్య, డి గోపి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సాంబశివ నగర్ లో సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డు ఆవిష్కరణ : నయీం అహ్మద్






పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డు కార్యక్రమం మొదట విడతగా పొన్నూరు పట్టణంలోని సాంబశివ నగర్ సచివాలయంలో ఏర్పాటు చేయనున్నట్లు స్థానిక మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్ బుధవారం విలేకరులకు తెలిపారు. సచివాలయ పరిధిలోని లబ్ధిదారుల వివరాలు డిస్ప్లే బోర్డు ద్వారా ప్రదర్శించపడుతుందని ఆయన పేర్కొన్నారు.

# చంద్రబాబు హిట్ జగన్ ఫట్ : మొహమ్మద్ నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్: గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 12వ డివిజన్లో ఇంచార్జ్ నసీర్ మొహమ్మద్ గారి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ టిడిపి నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నసీర్ మహమ్మద్ గారు మాట్లాడుతూ ప్రజలు ఈరోజు జగన్ రెడ్డి సైకో పాలనతో విసిగిపోయారని ఎప్పుడు జగన్ రెడ్డి దిగిపోతాడా అని ఎదురుచూస్తున్నారని దానికి ఉదాహరణ వైసిపి చేస్తున్న బస్సు యాత్రలు తుస్సు యాత్రలుగా మారడం ప్రజలు లేక కాళీ కుర్చీలకు మీటింగ్లు చెప్పు కోవడం బలవంతంగా తీసుకొచ్చిన ప్రజలు మీటింగ్లు మొదలవ్వకముందే బయటికి పారిపోవడం ఇవన్నీ చూసి వారిలో వారే వైసిపి పార్టీ ఓడిపోతుందని భావనలోకి వెళ్లిపోయారని ముఖ్యంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సామాజిక బస్సుయాత్ర పేరుతో జరిగిన తుస్సు యాత్ర ప్రజలందరూ గమనించారని స్థానిక ఎమ్మెల్యే ముస్తఫా కుటుంబాన్ని అసహ్యించుకుంటున్నారని బస్సు యాత్ర తుస్సు యాత్ర అవడంతో ప్రజల్లో తిరగలేక మొహం చాటేస్తున్నాడని ఒకవేళ వార్డులోకి వెళ్లిన ప్రజల చేతుల్లో చివాట్లు తిని వస్తున్నాడని సైకో రెడ్డి పర్దాలు కట్టుకొని యాత్రలు చేస్తున్నట్టు ఇక్కడ స్థానిక నాయకులు కూడా మొహాలకు మాస్కులు పెట్టుకొని తిరిగే పరిస్థితి వచ్చిందని రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని ప్రతి ఒక్క ఇంటిని ఈ ఒక్క ఓటర్ ని కలుస్తామని ప్రజల్లో చైతన్యం తెస్తామని గుంటూరు తూర్పు నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగరేస్తామని ఈ సైకో సీఎం ని తాడేపల్లి కొంప నుండి తరిమేదాకా ఎక్కడ వెనకడుగు వేయబమని ఈరోజు ప్రజల్లో చంద్రబాబు నాయుడు గారి అభివృద్ధి గురించి సంక్షేమం గురించి చర్చ జరుగుతుందని మళ్లీ చంద్రబాబు గారే సీఎం అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని ప్రజలు నమ్ముతున్నారని తెలుగుదేశం కార్యకర్తలు కూడా ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రజల్లోనే ఉండేలా కార్యక్రమాలు రూపొందించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ సలీం గారు, హఫీజ్ గారు, ఇక్బాల్ గారు, ఆరాధ్య వెంకటరమణ గారు, బద్రి, అన్వర్, కొణిదె దుర్గా ప్రసాద్ గారు, ముక్రమ్ యాసీన్, ఫరీద్, జహీర్, జానీ, అంజాద్, రషీద్, ఆరిఫ్, సిరాజ్, లక్ష్మణ్, షఫీ అంజాద్, మరియు టిడిపి కార్పొరేటర్లు పోతురాజు సమత, ముప్పవరపు భారతి, యల్లావుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంటీఎంసీ అభివృద్ధికి కృషి చేస్తా

## కమిషనర్ నిర్మల్ కుమార్



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం నూతన కమిషనర్ నిర్మల్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. నిర్మల్ కుమార్ గతంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ లో పని చేశారు. ప్రస్తుతం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పనిచేస్తూ బదిలీపై మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థకు కమిషనర్ గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నిర్మల్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో సమస్యలు పరిశీలించి సమస్యలు పరిష్కారానికి, ప్రస్తుతం జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు సజావుగా జరగడానికి కృషి చేస్తానన్నారు.

- కుటుంబం ఆరోగ్యంగా ఉంటే ఆర్థిక భారం తగ్గుతుంది
- ప్రతి పౌరుని ఆరోగ్య సంరక్షణే లక్ష్యం
- రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు

## పేదలకు వరం
# జగనన్న సురక్ష శిబిరం




సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: ఆరోగ్యవంతమైన కుటుంబానికి కాస్త ఆర్థిక వెసులుబాటు లభిస్తుందని, ప్రతి పౌరుని ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహి స్తున్నా మని రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి అన్నారు. బుధవారం పట్టణం లోని 15వ సచివాలయం పరిధిలో జరిగిన వైద్య శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసం గించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద వర్గాలకు జగనన్న సురక్ష శిబిరం ఒక వరమ న్నారు. గతంలో స్వచ్ఛంద సేవా సంస్థలు, కార్పొ రేట్ వైద్య శాలలు, కొంతమంది వ్యక్తులు నిర్వహించే వైద్య శిబిరాలను ఇప్పుడు ప్రభుత్వమే నేరుగా నిర్వహిస్తూ ప్రతి పౌరునికి రోగ నిర్ధారణ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తూ ఆరోగ్య సంరక్షణకు కృషి చేస్తుందన్నారు. అవసరమైన వారికి సమగ్ర వైద్యశాలలకు రిఫర్ చేస్తూ మెరుగైన వైద్యం అంది స్తున్నామన్నారు. మహానేత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత సమ ర్థవంతంగా జగన్మోహన్ రెడ్డి నిర్వహి స్తున్నారన్నారు. దీనికి తోడుగా క్షేత్రస్థాయిలో అనేక వైద్య సంస్కర ణలతో విప్లవాత్మకమైన సేవలందిస్తు న్నామన్నారు. సత్తెనపల్లి ఏరియా వైద్యశాలను సమూలంగా అభివృద్ధి చేశామని వివరించారు . నాటికి నేటికీ జరి గిన అభివృద్ధిని మీరు ప్రత్యక్షంగా పరిశీలించి పోల్చుకోవచ్చున్నారు. పట్టణంలో 918 మందికి సుర క్ష వైద్య శిబిరాల ద్వారా కంటి పరీక్ష నిర్వహించగా 443 మందికి కళ్ళజోళ్ళను అందిస్తూ, 15 మందికి ఆపరేషన్లను నిర్వహిస్తున్నా మన్నారు. ఆ ఈ శిబిరంలో మున్సిపల్ నాయకు లు చల్లంచర్ల సాంబశివ రావు,పక్కాల సూరిబాబు, వార్డు ఇంచార్జ్ నందిగం ఆదాం, వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్, కమిషనర్ కొలిమి షమ్మీ, పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి , చిలకా రమణ య్య పలు వార్డుల కౌన్సి లర్లు ఇన్చార్జిలు వైఎస్ఆ ర్సిపి అనుబంధ సంఘాల బాధ్యులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ఉన్నారు

# రాష్ట్రస్థాయి పోటీలకు సిద్ధమైన ఏ ఎం జి నెట్ బాల్ జట్టు



నాదెండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ నెట్ బాల్ పోటీలకు ఉమ్మడి గుంటూరు జిల్లా బాల, బాలికల జట్లు సిద్ధమయ్యాయి. అండర్ 17 విభాగంలో ఏఎంజీ పాఠశాల ప్రాంగణంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ఎంపికకు కొద్దిరోజుల క్రితం పోటీలు నిర్వహించారు. అనంతరం గడిచిన నాలుగు రోజులుగా ఈ జట్టుకు ప్రాంగణంలో శిక్ష ఇచ్చారు. బాల బాలికల జట్లు 12 మంది చొప్పున 24 మంది ఈనెల తొమ్మిది నుంచి 11 తేది వరకు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొని నెట్ బాల్ పోటీల్లో తలపడనున్నారు. ఈ సందర్భంగా ఏ ఎం జి సంస్థ సీ ఏ ఓ మాసిలమని మాట్లాడుతూ క్రీడాకారులకు పలు సూచన చేశారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలుపొంది ఉమ్మడి గుంటూరు జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో ఏ ఎం జి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే కృపాదానం, కోచ్ లు షేక్ ఖాసింబుడే , కే రాజు , మేనేజర్ సుధాకర్, మనోహర్ లతోపా టు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షులు పొలు సుధాకర్ , పిఈటిలు దార్ల కపిల్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం

## ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేటి నుంచి నుంచి ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా వై.యస్.అర్.సి.పి అధ్యక్షులు, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల వై.యస్.ఆర్.సి.పి యువజన విభాగం జోనల్ ఇంచార్జి వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ జగన్ ఎందుకు కావాలో పార్టీ కేడర్ ప్రజలకు వివరించాలని సూచిం చారు. ఇప్పటికే ప్రజలు జగన్మోహన్ రెడ్డి సంక్షేమ ప్రభుత్వం పై సానుకూలంగా ఉన్నారని మరలా ఆయనను ముఖ్యమంత్రిగా చేసేం దుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమర్కొండారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ తాడి వెంకటేశ్వర్ రెడ్డి, జడ్పిటిసి మల్లు స్వామి, మున్సిపల్ మాజీ చైర్మన్లు తురక కిషోర్, బోయ రఘురామిరెడ్డి, వైస్ చైర్మన్ పోలూరు నరసింహారావు, వార్డు కౌన్సిలర్లు రామిశెట్టి వెంకటేశ్వర్లు గట్ల అరుణ కోటిరెడ్డి, భూదాల మరియమ్మ, ఉప్పలపాడు జానీ, ఓరుగంటి జయప్రకాశ్ రెడ్డి, గొట్టం బ్రహ్మారెడ్డి ముర్తల ఉమామహేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



## స్వాతంత్రం శాంతి ఆశయ సాధన సిపిఐ లక్ష్యం: సిహెచ్ నిర్మల

పెదకూరపాడు మేజర్ న్యూస్: స్వాతంత్ర్యం శాంతి అభ్యుదయం ఆశయ సాధనె లక్ష్యంగా 1938లో ఆవిర్భవించిన ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య ఉద్యమ స్ఫూర్తితో ప్రతి మహిళ రాజకీయ చేతనంతో ముందు పెట్టున నిలవాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా నాయకురాలు చెరుకుమల్లి నిర్మల అన్నారు .

# సమస్యల పరిష్కారం కోసమే జగనన్నకు చెబుదాం

## కలెక్టర్ శివ శంకర్

మాచవరం, మేజర్‌న్యూస్: సమస్యల పరిష్కారం కోసమే జగనన్న చూద్దాం కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర అన్నారు. బుధవారం మాచవరం మండలంలో జగనన్న కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఇప్పటి వరకు అనేక కార్యక్రమాలు రూపొందించిందని ఇంకా ఏమైనా మిగిలి ఉంటే జగనన్న చూద్దాం కార్యక్రమంలో తెలియజేయాలని కలెక్టర్ తెలి పారు. ముఖ్యంగా రెవెన్యూ సంబంధమైన టువంటి సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తారన్నారు. జిల్లాలో 22 a కింద ఉన్న భూముల పై నిషేధాన్ని తొలగిస్తామ న్నారు. ఎమ్మార్వోలకు సూచన చేయడం జరిగిందన్నారు. ఇంకా సమస్యలు ఏమైనా ఉంటే స్థానిక ఎమ్మార్వో ల దృష్టికి తీసుకురావాలన్నారు. జాయింట్ కలెక్టర్. గురజాల ఆర్డీవో.. నియోజక వర్గస్థాయి అధికారులు సిబ్బంది మండల స్థాయి ప్రభుత్వ అధికారులు సిబ్బంది సచివాలయం అధికారులు సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు మండలంలోని ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజాప్రతినిధులు హాజరయ్యారు



## తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో పల్నాడు సరిహద్దు జిల్లాల భద్రత సమావేశం

### - పాల్గొన్న పల్నాడు జిల్లా కలెక్టర్, ఎస్పీ

నరసరావుపేట, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల జరగనున్న నేపథ్యంలో బుధవారం నల్గొండలోని పెన్నా సిమెంట్స్ సమావేశ మందిరంలో పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఐఏఎస్ , పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ , నల్గొండ జిల్లా కలెక్టర్ ఆర్. వి.కర్ణన్ ఐఏఎస్, నల్గొండ ఎస్పీ అపూర్వరావు ఐపీఎస్, ఇరు జిల్లాల పోలీస్ అధికారులతో అంతరాష్ట్ర సరిహద్దు జిల్లాల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలు భద్రత అంశాల గురించి చర్చించడం జరిగింది. జిల్లా,అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల గుండా నిబంధనలు అతిక్రమించి చట్ట వ్యతిరేకంగా అక్రమ నగదు, అక్రమ మద్యం ,మరియు ఇతర వస్తువులు రవాణా జరుగుకుండా ఉండే విధంగా నిరంతర నిఘాను ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలి. పల్నాడు జిల్లా సరిహద్దులో గల సూర్యాపేట, నల్గొండ జిల్లాలకు రాకపోకలు సాగించే రహదారుల వెంబడి పోలీసు శాఖకు సంబంధించి తొమ్మిది చెక్పోస్టులు ,ఎక్సైజ్ శాఖకు సంబంధించి రెండు చెక్పోస్టులు అదేవిధంగా అటవీ రవాణా శాఖకు సంబంధించిన చెక్పోస్టులు ఒక్కొక్కటి ఉన్న చెక్ పోస్ట్ ల వద్ద ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించాలి. నిరంతరం వాహన తనిఖీలు చేపట్టే విధంగా తగినంతమంది సిబ్బందిని చెక్ పోస్టు వద్ద కేటాయించాలి.ఈ సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టర్ పొందుగల మరియు వడపల్లి వద్ద చెక్పోస్టులను తనిఖీ చేసి అక్కడి సిబ్బందికి పలు పలు సలహాలు సూచనలు ఇచ్చినారు.



### జగన్ మాటల ముఖ్యమంత్రి కాదు
## చేతల ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ మర్రి

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పంపిణీ చేశారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మాటలు వాడు కాదు చేతుల్లో చేసి చూపించిన ఏకైక ముఖ్యమంత్రి అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీలకు ,గౌరవం కల్పించిన నేత వైయస్ జగన్ అన్నారు. రాష్ట్రంలో పేద వర్గాలను సంపన్నులుగా తీర్చిదిద్దేందుకు పలు సంక్షేమ పథకాలు సంస్కరణలు చేపలు పేదవారి గుండె చప్పుడు అయ్యారని ఆయన తెలిపారు. తదుపరి చిలకలూరిపేట లోని తన నివాసంలో బుధవారం లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. అసంతి సుబ్బారా వుకు రూ. 1,30,000/-, షేక్ మహబూబ్ సుబానికి రూ. 1,20,000/- చెక్కులు మర్రి అందజేశారు. ఈ సందర్భంగా మంజూ రు చేసినందుకు ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డికి, శాసన మండలి సభ్యులు శ్మర్రి రాజశేఖర్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.



# మరో మారు వైకాపాలో లుకలుకలు బహిర్గతం



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి నియోజకవర్గ వైకాపాలో అంతర్గత విభేధాలు మరో మారు బహిర్గతం అయ్యాయి. బుధవారం రాత్రి మంగళగిరి పట్టణంలోని వైదేహి కళ్యాణ మండపంలో నియోజకవర్గస్దాయిలో ఎపికి జగన్ ఎందుకు కావాలంటే అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యదర్శి ఈదూలమూడి డేవిడ్ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో దుగ్గిరాల జెడ్పిటిసి ఆరుణ ఆర్కే మీటింగ్ కు రాకపోవటం బాధకారం అన్నారు. ఆర్కే పోటీ చేయకపోవటానికి, చేయనని చేపట్టానికి చాలా కారణాలు ఉన్నాయి అన్నారు. మంగళగిరిలో ఆర్కే పోటీ చేయకపోతే 174 సీట్లే వస్తాయి. దుగ్గిరాల మండలంకు 50 కోట్ల నిధులు ఇస్తామని ఇవ్వలేదు. లోకేష్ ను ఓడించిన ఆర్కే కు మినిస్టర్ ఇస్తామని ఇవ్వలేదు. ఆర్కే పోటీ చేయక పోతే ఆర్కే సీటు కోసం మనందరం ధర్నా చేయాలని అన్నారు. ఎంపి ఆళ్ల అమోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ కొన్ని కారణాల వలన ఎమ్మెల్యే ఆర్కే మీటింగ్ కు రాలేకపోయారు. 25 సంవత్సరాలు వైసిపి జెండా మంగళగిరిలో ఎగిరే విధంగా పునాది వేసుకోవాలి. అ పని ఆర్కే చేశాడు. వృద్దా పోనీయాం. ఆర్కే ను ఎలా అదరించారో అదే కోనసాగిం చాలి. పని ముందు చూపుతో చేయాలని అన్నారు సీఎం, ఆర్కే చాలా క్లోజ్ గా వుంటారని అది నియోజకవర్గ పార్టీ శ్రేణులు గమనించా లన్నారు. మంగళగిరి గడ్డపై మరొకసారి వైఎస్ఆ ర్సిపి జెండా రెపరెపలాడటం ఖాయమని అందరూ కష్టపడి పని చేయాలన్నారు. బస్సు యాత్ర, వై నాట్ నీడ్స్ జగన్ కార్యక్రమా లను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకులు నిమ్మకాయల రాజనారాయణ మాట్లాడూతూ మంగళగిరి నియోజకవర్గంలో సంక్షేమం తో పాటు స్థానిక ఎమ్మెల్యే ఆర్కే నేతృత్వంలో మునుపేన్నడు లేనివిధంగా నియోజవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కారణాలు అవుతాయని అన్నారు. గత ఐదేళ్ల తెలుగుదేశం పరిపాలనలో మంగళగిరి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమని.., కానీ నేడు ఎమ్మెల్యే ఆర్కే విశేషమైన కృషితో మంగళగిరి ముఖచిత్రమే మారిపోయిందని, నిరుపేద చేనేత కార్మికులకు పెద్ద పీట వేశారని పేర్కొన్నారు. అసంతృప్త నేత ఎంటిఎంసి పార్టీ అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డికి ప్రసంగించేందుకు అవకాశం ఇవ్వలేదు. దుగ్గిరాల ఎంపిపి తాడిబోయిన సంతోష రూపవాణి, జెడ్పిటిసి మేకతోటి అరుణ, చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు నిమ్మకాయల రాజనారాయణ, డొక్కా, మర్రి రాజశేఖర్, అమోధ్య రామిరెడ్డి ప్రసంగంతో ముగించారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి మున్నంగి గోపిరెడ్డి సమావేశంకు హాజరుకాలేదు. వీరితో పాటు తాడేపల్లి మాజీ కౌన్సిలర్లు, దుగ్గిరాల మండలంకు చెందిన అంసతృప్త నేతలు గైర్హజారు కావటం గమనార్హం. కార్యక్రమంలో వైకాపా నాయకులు రాష్ట్ర గ్రంధాలయ సంస్ద చైర్మన్ మందపాటి శేషాగిరిరావు, మున్నంగి వివేక్, బుర్రుముక్కు వేణుగోపాలరెడ్డి, మునగాల మల్లేశ్వరరావు, బ్రహ్మర్గణ రెడ్డి, దామర్ల కుభేరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కరవు మండలాల ప్రకటనకు సీఎంకు నామోషీ ఎందుకు..?



తెనాలి రూరల్, మేజర్ న్యూస్ : ఒకప్పుడు కాల్వల నిండా నీరు... కనుచూపు మేర పచ్చని పైరుతో కళకళలాడేది. నేడు ఆ పరిస్థితి మారిపోయింది. పంట సాగుకు చుక్క నీరు అందక నెర్రెలిచ్చిన బీళు ,,... ఎండిపోయిన చేలు కనిపిస్తున్నాయి' పశ్చిమ కృష్ణా డెల్టా రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. పశ్చిమ కృష్ణా డెల్టాలో ఎండిపోయిన పంట పొలాలను జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ బుధవారం పరిశీలించారు. తెనాలి రూరల్ మండలం, కొలకలూరు, ఖాజీపేట, హాఫ్ పేట గ్రామాల పరిధిలోని పశ్చిమ కృష్ణా డెల్టా, 3, 4 బ్రాంచ్ కెనాల్స్ నీరు లేక ఎండిపోయిన పంట పొలాల్లోకి వెళ్లి రైతులతో మాట్లాడారు. అక్కడున్న పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఒక్కో రైతుతో విడిగా మాట్లాడారు. వారి కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఎందుకు నీరు అందడం లేదో రైతులు మనోహర్ కి వివరించి చెప్పారు.తులు తమ బాధను వెల్లడించారు. పంటను కాపాడుకునేందుకు రోజూ నీటి కోసం ఓ యుద్ధమే చేస్తున్నామన్నారు. పంట ఈనే దశలో తడుల కోసం కష్టమంతా కోర్చి కష్టపడుతున్నామనీ, పశ్చిమ కృష్ణా డెల్టా లోని పంట పొలాలకు సాగునీరు లేకపోవడంతో ఎండిపోయి కనిపిస్తున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. కాలువల నిండా తూటి కాడ పూడుకుపోయిందనీ, ఎన్నో ఆశలతో ఊడ్చిన చేళ్లకు నీరు అందక పూర్తిగా వరిదుబ్బు దశలోనే ఎండిపోతున్నాయని తెలిపారు. గతంలో ఎన్నడూ పశ్చిమ కృష్ణా డెల్టాలో సాగునీరు విషయంలో ఇంతటి దుర్భిక్ష పరిస్థితి లేదని, వేలకు వేల రూపాయలు పెట్టుబడులు పెట్టినా పైసా వస్తుందనే ఆశ కలగడం లేదన్నారు. కృష్ణా డెల్టాలోని ఏ కాలువలోనూ నీరు లేకపోవడంతో రైతులు పంట తడులు కోసం సొంతంగా మోటారు ఇంజిన్లు వాడుకోవాల్సి వస్తుందన్నారు. నీరు అందించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని, కనీసం చివరి తడులకు సైతం నీరు అందించడంలో వారాబందీ పద్ధతి కూడా విఫలం అయిందని ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నామని రైతులు ఎండిపోయిన పంట పొలాలను మనోహర్ కి చూపిస్తూ విలపించారు. రైతుల వెతలను, వ్యధలను ఓపికగా విన్న మనోహర్ అక్కడే మీడి యాతో మాట్లాడుతూ తమది రైతు ప్రభుత్వమని, మనసున్న ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడం మాత్రమే ముఖ్యమంత్రికి తెలుసు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిని ఏ మాత్రం వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. సాగు నీటి విడుదల విషయంలో రైతుల పట్ల వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కఠిన వైఖరి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుంది. పంటలు సాగు కోసం నీరు కూడా సరిగా అందించలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉంది. రాష్ట్రంలో రైతులు ఇబ్బంది పడుతున్నారని, కరువుతో అల్లాడుతున్నారని ప్రకటించడానికి వైసీపీ ప్రభుత్వానికి నామోషీ వచ్చింది. మనోహర్ వెంట పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కళ్యాణం శివ శ్రీనివాస్, గుంటూరు, కృష్ణా జిల్లాల అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బండ్రెడ్డి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శులు వడ్రాణంమార్కండేయబాబు, మండలి రాజేష్, గుంటూరు నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్, పార్టీ నాయకులు బండారు రవికాంత్, ఇస్మాయిల్ బేగ్, హరిదాసు గౌరీ శంకర్, పసుపులేటి మురళీకృష్ణ, తోటకూర వెంకట రమణారావు, గుంటూరు కృషమోహన్, చొప్పర ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు పై సందేహాల పరిష్కారానికి జిఎంసి హెల్ప్ డెస్క్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఓటర్ల జాబితా నూరు శాతం పారదర్శకంగా ఉండేలా బిఎల్ఓలు, సూపర్వైజరి అధికారులు భాధ్యత తీసుకోవాలని, ఓటు పై సందేహాల నివృత్తికి జిఎంసిలో హెల్ప్ డెస్క్ ని ఏర్పాటు చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి అధికారులకు స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ ఛాంబర్లో ఎన్నికల విధులపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల ఓటర్లకు తమ ఓటుకు సంబంధించిన ఏ సందేహం ఉన్నా తీర్చడానికి వీలుగా నగరపాలక సంస్థ ప్రదాన కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ని గురువారం నుండి ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓటర్లు తమ ఓటుకి సంబందించి హెల్ప్ డెస్క్ కి వచ్చి తెలుసుకోవచ్చని, లేదా 0863-2345104, లేదా 2345105 నంబర్లకు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:30 గంటల లోపు ఫోన్ చేసి కూడా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే ఓటర్ల జాబితా నూరు శాతం పారదర్శకంగా ఉండేలా బిఎల్ఓలు, సూపర్వైజరి అధికారులు భాధ్యత తీసుకోవాలని, నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, బిఎల్ఓలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బిఎల్ఓలు తమ పరిధిలోని ఓటర్ల జాబితాపై సమగ్ర అవగాహన కల్గి ఉండాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులు లేదా ఓటర్లు జాబితా పై అడిగే సందేహాలను పరిష్కరించాలని ఆదేశించారు. నగరంలోని పోలింగ్ కేంద్రాలకు నంబరింగ్ పూర్తి అయిందని, సూపర్వైజరి అధికారులు తమ పరిధిలోని కేంద్రాలను పరిశీలించి, ఎక్కడైనా నంబరింగ్ లేకుంటే పట్టణ ప్రణాలిక అధికారులతో సమన్వయం చేసుకొని పూర్తి చేయాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ (ఇంచార్జి) సిహెచ్.శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య, ఎలక్షన్ సెల్ సూపరిండెంట్లు ప్రసాద్, సాంబశివరావు, పద్మ పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితులకు మూడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష

పెదకాకాని మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా పెదకాకాని పోలీసు స్టేషన్ పరిధిలో 2016 సంవత్సరంలో జరిగిన మర్డర్ కేసులో నిందితులకు మూడు సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష మరియు రూ.2000/- జరిమానా విధిస్తూ గుంటూరు జిల్లా రెండవ అడిషనల్ జిల్లా జడ్జి తీర్పునిచ్చారు గుంటూరు రేంజ్ ఐ.జి శ్రీ పాల రాజు ఐపిఎస్ ఆదేశాలతో ఈ కేసులో నిందితులకు శిక్ష పడేందుకుగాను ప్రాధాన్యత కేసుల జాబితాలో చేర్చి, ప్రాసిక్యూషను త్వరతిగతిన పూర్తి చేసినట్లు పెదకాకాని పోలీసులు తెలిపారు పెదకాకాని పోలీసు స్టేషను పరిదిలో 2016 సంవత్సరంలో %జతీ చీశీ 49/2016 ఐ/ం 302,324,323,506 IPC గా నమోదైన కేసులో నిందితులు అయిన పాశం వెంకటేశ్వరరావు జంగమేశ్వరపాడు, గురజాల, పల్నాడు జిల్లాకు చెందిన నల్లగోర్ల కొండలు, మంచి కృష్ణ, తండా లాలు అనే నలుగురు ముద్దాయిలకు మూడు సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు రూ.2000/- జరిమానా విధిస్తూ రెండవ జిల్లా జడ్జి గారు విధించినట్లు జిల్లా అడ్మిన్ అడిషనల్ ఎస్పీ సుప్రజ తెలిపారు లోగడ పై కేసులో స్వర్గీయ సిఐ శేషారావు దర్యాప్తు పూర్తి చేసి, నిందితులను అరెస్టు చేసి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారు ఈ కేసులో పోలీసువారి తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటరుగా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ మధుసూదనరావు వాదనలు వినిపించగా, పెదకాకాని పోలీసులు మరియు కోర్టు మానిటరింగ్ సెల్ సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపర్చారన్నారు. నిందితులకు శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులు, ప్రాసిక్యూషన్ అధికారులను గుంటూరు రేంజ ఐజి బాలరాజు ఐపిఎస్ అడ్మిన్ అడిషనల్ ఎస్పీ సుప్రజ అభినందించారు.

# జిఎంసి అదనపు కమిషనర్ గా లక్ష్మీ శివ జ్యోతి బాధ్యతలు స్వీకరణ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జిఎంసి అదనపు కమిషనర్ గా భాధ్యతలు తీసుకున్న లక్ష్మీ శివ జ్యోతి గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ గా లక్ష్మీ శివజ్యోతి బుధవారం భాధ్యతలు తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్ల బదిలీలో భాగంగా బాపట్ల డి.ఆర్.ఓ.గా విధుల్లో ఉన్న లక్ష్మీ శివజ్యోతి ను గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జిఎంసి అదనపు కమిషనర్ గా విధుల్లో ఉన్న పెద్ది రోజాని కృష్ణా జిల్లా డిఆర్ఓగా బదిలీ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం శివజ్యోతి నగర కమిషనర్ కీర్తి చేకూరి ని మర్యాదపూర్వకంగా కలిసి జాయినింగ్ రిపోర్ట్ అందించి విధుల్లో చేరారు.

# కుంచనపల్లి కుమార్ నాయుడు అకాల మరణనం





గుంటూరు, మేజర్ న్యూస్: జనసేన పార్టీ గుంటూరు జిల్లా ముఖ్య నాయకులు కుంచనపల్లి కుమార్ నాయుడు అకాల మరణనం చెందినారు, ఈరోజు వారి స్వగ్రామం ఉన్నవ గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు, జనసేన లో క్రియాశీలకంగా వ్యవహరించి పార్టీని ముందుకు తీసుకు వెళ్తూ క్షేత్రస్థాయిలో పార్టీ యొక్క బలోపేతానికి వారు ఎంతో కృషి చేశారని, వారి యొక్క మరణం పార్టీకి తీరనిలోటని, ఎప్పుడు ఉత్సాహంగా కనిపించే కుంచనపల్లి కుమార్ అకాల మరణం జీర్ణించుకోలేకపోతున్నామని గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు గారు తెలిపారు. వారి కుటుంబానికి, జిల్లా నాయకులు కార్యకర్తలు ప్రగాఢ సానుభూతి తెలిపినారు.